తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





## అంతరిక్ష కేంద్రంలో జాతీయ భద్రత వారోత్సవాలు





శ్రీహరికోట (తడ), మార్చి 11 ప్రభాతవార్త

శ్రీహరికోటలోని సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం 54వ జాతీయ భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ముగింపు రోజు ముఖ్య అతిథిగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ నొయిడాకు చెందిన డైరెక్టర్ ఎన్.సెంథిల్‌కుమార్ పాల్గొన్నారు. స్థానిక బ్రహ్మప్రకాష్ హాలులో జరిగిన కార్యక్రమంలో షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, కంట్రోలర్ శ్రీనివాసులురెడ్డి, సిజిఎం వెంకటరెడ్డి, డిజిఎం సుబ్బానందం తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పలువురు షార్ ఉద్యోగులు, భద్రత దళాల సిబ్బంది పాల్గొన్నారు.

## కారులో మంటలు, ప్రయాణిస్తున్న వారు సురక్షితం

పాకాల, మార్చి 11, ప్రభాతవార్త



పాకాల మండలం పదిపుట్లబైలు క్రాస్ రోడ్డు మార్గంలో మహేంద్ర కారులో మంగళవారం ఉదయం మూడు గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. కారు తిరుపతి నుండి కొమిరెడ్డిగారిపల్లి మార్గంలో కల్లూరు మీదుగా మదనపల్లికి వెళ్తున్నారని పాకాల అగ్నిమాపక శాఖ అధికారి గుణశేఖర్ రెడ్డి తెలియజేశారు. చిత్తూరు ఫైర్ కంట్రోల్ రూమ్ నుండి సమాచారం రావడంతో సకాలంలో స్పందించి సంఘటన స్థలానికి వెళ్లి మంటలు వ్యాప్తి చెందకుండా ఆర్పామని పేర్కొన్నారు. కారులో ప్రయాణిసిస్తున్న ముగ్గురు వ్యక్తులు సురక్షితం బయటపడ్డారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాప శాఖ సిబ్బంది మనోహర్ రెడ్డి, సురేంద్రబాబు, బాలాజీ, నాగార్జున పాల్గొన్నారు.

### ఉభయదేవేరులతో

# తెప్పపై మురిసిన మలయప్ప

### -గోవిందనామస్మరణలతో పుష్కరిణి పులకింత





తిరుమల, మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి:

వేసవిలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు పుష్కరిణిలో తెప్పలపై విహరిస్తూ సేదదీరడానికి ఐదురోజులు జరిపించే సాలకట్ల తెప్పోత్సవాల్లో మూడోరోజు మంగళవారం రాత్రి మలయప్పస్వామిగా అభయమిచ్చారు.. సాయంత్రం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకున్న తరువాత ఆలయం నుండి శ్రీదేవిభూదేవిసమేతుడై మలయప్పస్వామి మాఢవీధుల్లో ఊరేగుతూ తెప్పపై మూడుచుట్లు విహరించాడు. పెద్దజీయంగారు, చిన్నజీయంగారు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, విజిలెన్స్ వింగ్ విఎస్‌ఓ ఎన్టీవిరామ్‌కుమార్, ఇఇలు సుబ్రమణ్యం, సుధాకర్, డిఇ చంద్రశేఖర్, ఆలయ ఏవిఎస్‌ఓ రాజశేఖర్ కర్పూర హారతులిచ్చి తెప్పను కదిలించారు. భక్తులు గోవిందనామస్మరణలు చేయగా దేవదేవుడు అధిరోహించిన తెప్ప పుష్కరిణిలో పవిత్రమైన తీర్థంలో కదిలింది. అన్నమయ్య ప్రాజెక్టు కళాకారులు సంకీర్తనలు ఆలపించగా భక్తులు స్వరం కలిపారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

### - మూడు డిసిల్టేషన్ పాయింట్ల నుంచి ఉచిత ఇసుక
### - పాదర్శకంగా ప్రజలకు అందుబాటులో పంపిణీ : కలెక్టర్





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ డాక్టర్ వెంకటేశ్వర్, హర్షవర్ధన్ రాజు

తిరుపతి కలెక్టరేట్, మార్చి 11 ప్రభాతవార్త : తిరుపతి జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా స్థాయి ఇసుక కమిటి సమావేశం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాతో కలిసి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రభుత్వానికి ఇసుక ద్వారా ఎలాంటి ఆదాయం ఆశించకుండా ప్రజలకు అందుబాటులోకి పారదర్శకంగా ఇసుక అందేలా పలు చర్యలు చేపట్టిందన్నారు. ఈ ఉచిత ఇసుక అందుబాటులో ఉండుట కోసం మూడు ఇసుక స్టాక్ పాయింట్స్ ఏర్పాటు చేసి ఇసుక సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవకతవకలుకు తావు లేకుండా ప్రజలకు పారదర్శకంగా ఇసుకను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్టాక్ పాయింట్ల వద్ద పోలీసులు, సీసీ కెమెరాల నిఘా 24 గంటలు ఉంటుందన్నారు. ఇసుక స్టాక్ పాయింట్ల అనుమతి ఉన్న చోట్లే ఇసుక తీసుకోవాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అడిషన్ ఎస్పీ(లా అండ్ ఆర్డర్) రవి మనోహరాచారి, నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తిరుపతి, శ్రీకాళహస్తి, ఆర్డీవోలు రామ్మోహన్, భానుప్రకాష్‌రెడ్డి, జిల్లా గనుల శాఖ అధికారి బాలాజీ నాయక్, గూడూరు ఏడీ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు, డీడీ గ్రౌండ్ వాటర్ నాగమల్లేశ్వరరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కట్టుకున్న భార్యపై హత్యాయత్నం

### -స్క్రూడ్రైవర్‌తో పొడిచిన భర్త

నాయుడుపేట, మార్చి 11 ప్రభాతవార్త

తిరుపతిజిల్లా, పెళ్లకూరు మండలం, టెంకాయతోపు, గుర్రప్పతోటలో భార్య లక్ష్మీప్రియను అతి కిరాతకంగా స్క్రూడ్రైవర్‌తో పొడిచిన భర్త హేమంత్, లక్ష్మీ ప్రియ కేకలు విని కాపాడిన స్థానికులు. వివరాలు మేరకు శ్రీకాళహస్తికి చెందిన హేమంత్ కుమార్ అనే యువకుడు కడప జిల్లా రైల్వే కోడూరుకు చెందిన లక్ష్మీప్రియను పెద్దలను ఎదురించి ప్రేమ వివాహం చేసుకున్నాడని స్థానికులు తెలిపారు. హేమంత్ కుమార్ పెళ్ళిఅయిన కొద్ది రోజుల నుండే లక్ష్మీప్రియను కట్నం డబ్బులు తెవాలని, లేకుంటే నేను ఇంట్లో నుంచి తరిమేస్తానని కొట్టడంతో తన తల్లిదండ్రుల వద్దకు వెళ్ళి అక్కడే ఉండేదని వివరించారు. వివాహం అయిన ఒక సంవత్సరానికి మగ బిడ్డకు జన్మనిచ్చిన లక్ష్మీప్రియ భర్త హేమంత్‌కుమార్ అనుమానం పడడం మొదలు పెట్టాడని అన్నారు. గత నాలుగు నెలల క్రితం భార్య దగ్గరకు వెళ్ళి, నిన్ను భాగా చూసుకుంటానని చెప్పి, శ్రీకాళహస్తిలో ఓ ఇల్లు అద్దెకు తీసుకుని జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో రెండు రోజు క్రితం భార్యభర్తల మధ్య వివాదం చోటు చేసుకోవడంతో భార్యపై దాడికి పాల్పడ్డాడు. దాడిలో గాయపడిన భార్యను ఆసుపత్రికి తీసుకెళ్తానని చెప్పి నమ్మబలికించి పెళ్లకూరు మండలం టెంకాయతోపు వద్దకు తీసుకువచ్చి అతి కిరాతకంగా స్క్రూడ్రైవర్‌తో పొడిచి దాడి చేశాడు. అటుగా వెళ్ళుతున్న యువకులు గమనించిన లక్ష్మీప్రియను కాపాడినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మీప్రియను తగు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

## రేణిగుంట రైల్వే స్టేషన్‌లో గూడ్స్ రైలుకు తొలగిన కప్లింగ్...

రేణిగుంట మార్చి 11 ప్రభాతవార్త



రేణిగుంట రైల్వే స్టేషన్ లో రోడ్ నెంబర్ 10లో ఓ గూడ్స్ రైలుకు మంగళవారం రాత్రి కప్లింగ్ ఊడడంతో కొన్ని వ్యాగన్లు రైలు నుండి విడిపోయాయి. అధికారులు అప్రమత్తం కావడంతో ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళ్తే తమిళనాడు రాష్ట్రం మేర్లపాకం నుండి గాస్పూర్ కు కార్ల లోడ్‌తో వెళ్తున్న గూడ్స్ రైలు వ్యాగిన్లకు సంబంధించిన కప్లింగ్ ఊడిపోవడంతో కొన్ని వ్యాగన్లు గూడ్స్ నుండి విడిపోయాయి. ఈ క్రమంలో గూడ్స్ రైలు దాదాపు అరగంటసేపు నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న రైల్వే అధికారులు, ఆర్పిఎఫ్ అధికారులు తమ సిబ్బందితో అక్కడికి చేరుకొని ముందుకు వెళ్లిపోయిన రైలు భోగిలను వెనక్కు తీసుకొచ్చి కప్లింగ్ తగిలించి పంపారు. రైల్వే అధికారులు అప్రమత్తం కావడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. గతం లో కూడా ఇక్కడే గుడ్సు వాగిన్లు పట్టాలు తప్పాయని రైల్వే అధికారులే చర్చించుకోవడం గమనార్హం.ఆర్పిఎఫ్ సిఐ సందీప్ ఆదేశాల మేరకు ఆర్పిఎఫ్ సీఐ సుధాకర్ తమ సిబ్బందితో అక్కడ చేరుకొని పరిస్థితులను సమీక్షించారు.

# మసీదుల నిర్వహణకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి!

### శాసనసభలో శ్రీకాళహస్తి ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి



శ్రీకాళహస్తి, మార్చి 11 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రమైన నియోజకవర్గంలో మసీదులు, దర్గాలు, ముస్లిం శ్మశానాలు, ఈద్‌గాహ్‌ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని కూటమి ప్రభుత్వం ప్రత్యేక నిర్వహణ నిధులు మంజూరు చేస్తే మంచిపేరు వస్తుందని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి శాసనసభలో ప్రస్తావించారు. మంగళవారం జీరో అవర్‌లో శ్రీకాళహస్తి మైనారిటి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ వారి ప్రార్థనా మందిరాలకు సంబంధించి ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. అంతేకాక మైనారిటి ముస్లిం ఆర్థిక స్థితి గతులను వివరిస్తూ వారికిమైనారిటి ముస్లిం కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక రుణ సదుపాయాలకు అవకాశం కల్పించాలని చిన్న చిన్న వ్యాపారాల అభివృద్ధికి ప్రత్యేకంగా ఆదుకోవాలని కోరారు. ఇక శ్రీకాళహస్తి నియోజకర్గంలో 22 మసీదులు, 10 దర్గాలు, శ్మశానాలు6 ఈద్‌గాహలు 4 షాదిమహల్స్ 4 ఉన్నాయని వివరించారు. ముఖ్యంగా షాదీమహల్స్ భూత్ బంగాలాలుగా మారాయన్నారు. గత ఐదేళ్ళ పాలనలో నిర్లక్ష్యం వల్ల షాదీమహల్స్‌లో కనీసం ఒక్క లైట్ లేదు. పెచ్చులూడుతున్న భవనాలు కనీసం బూజు దులిపే దిక్కు కూడా లేనట్లు మారిందన్నారు. ఇక ఈద్‌గాహ్‌ల పరిస్థితి పరిశీలిస్తే పైన టాప్‌లేదు. కింద ఫ్లోరింగ్ లేదు. కనీసం చేతులు కడుక్కోవటానికి కోళాయిల్లేదు. మంచినీటి సదుపాయం లేదు. ఇక శ్మశానాల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. అక్కడే శ్మశానాలు ఉన్నాయి. అక్కడ కనీసం రాత్రి వేళల్లో వెళ్ళాలంటే భయం, పిచ్చిమొక్కలు పెరిగి విష పురుగులు సంచరిస్తున్నాయని వివరించారు. మసీదులు, షాదిమహల్స్‌కు పూర్వ వైభవం తీసుకురావటానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. ఏటా నిర్వహణ ఖర్చులుకు కనీసం రూ.20 నుంచి 50వేలు మంజూరు చేయాలని అభ్యర్థించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సుమారు 20వేల మంది ముస్లింలు ఉన్నారని వివరించారు.

# పుత్తూరు మున్సిపాలిటీ అవినీతిపై సమగ్ర విచారణ

### అసెంబ్లీలో నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్



పుత్తూరు, మార్చి 11 ప్రభాతవార్త

పుత్తూరు మున్సిపాలిటీలో 2019 నుంచి 2024 వరకు జరిగిన అవినీతి పై సమగ్ర విచారణ చేయిస్తామని రాష్ట్ర మున్సిపల్ శాఖామంత్రి పి.నారాయణ మంగళవారం అసెంబ్లీలో ప్రకటించారు. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో పుత్తూరు మున్సిపాలిటీలో జరిగిన అవినీతి పై విచారణ జరిపించాలని అసెంబ్లీలో నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ప్రస్తావించారు. వివిధ కాంట్రాక్టు పనుల్లోనే కాకుండా ప్రత్యేకించి అధికార యంత్రాంగం అవినీతికి పాల్పడిందని, అందువలన ప్రజల సొమ్ము వృధా అయ్యిందని దీనిపై విచారణ నిర్వహించాలని ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. పనులుకు ఎలాంటి నిబంధనలు పాటించకుండా అధికారులు ఇష్టానుసారంగా పనులు చేపట్టారని ఆరోపించారు. మున్సిపాల్ భవనం నిర్మాణంలో కౌన్సిల్ అనుమతులు లేకుండా పనులు చేపట్టడమే కాకుండా ఇష్టానుసారంగా అదనంగా బిల్లులు చెల్లించిన్నట్లు చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలో మోటారు మరమ్మతులకు నోచుకున్న వాటిని రిపేరు చేసిన వృధా వస్తువులు కనిపించకపోవడం జరిగిందన్నారు. అలాగే పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలో మంచినీటి ట్యాంకు రమ్మత్తుకు గురైయిందని బాగుచేయడంకు 40 లక్షల రూపాయాలు ఖర్చు చేశారని, అక్కడ కేవలం మూడు నాలుగు లక్షల రూపాయాలు పనులు చేపట్టాలేదని సభ దృష్టికి తీసుకు వచ్చారు. వైసీపీ ప్రజాప్రతినిధులకు మేము ఏమి తక్కువ కాదన్నట్లు అధికారులు పోటీపడిన్నట్లు స్పష్టమవుతుంది తెలిపారు. సమగ్ర విచారణ చేపట్టి కారకుల పై చర్యలు తీసుకోవలిని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే తెలిపిన మేరకు మంత్రి నారాయణ స్పందిస్తూ అక్కడ నిబంధనలకు విరుద్ధంగా పనులు జరిగిన్నట్లు తెలుస్తోందని కమిటీ వేసి విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు. సందర్భంగా స్పీకర్ చింతకాలయ అయ్యన్న పాత్రులు మాట్లాడుతూ విచారణ కమిటీలో అవినీతికి పాల్పడి అధికారులు ఉన్నారని ఎమ్మెల్యే చెప్పారని, విచారణ నివేధిక లోపలు వెలుగులోకి ఇచ్చే అవకాశం ఉండదని, కావున కమిటీలో మార్పులు చేయాలని చూచించారు. అందుకు మంత్రి స్పందించి అలాగే విచారణ కమిటీ సభ్యులు మార్పులు చేసి విచారణ చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# ఇరువర్గాల విద్యార్థుల ఘర్షణ

### - పోలీసులను అడ్డుకున్న స్థానికులు

పలమనేరు, మార్చి 11, ప్రభాతవార్త:

పలమనేరు పట్టణంలో ఇరువర్గాల విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో ఓ వర్గం విద్యార్థులు ఫిర్యాదులో విచారణకు వెళ్లిన పోలీసులను స్థానికలు అడ్డగించడంతో పలమనేరు, గంగవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ముగ్గరు సిఐలు, ఎస్‌ఐలు, సుమారు 20 మంది పోలీసు సిబ్బంది రంగప్రవేశంలో మదనపల్లె రోడ్డులోని రఘువీరారెడ్డి కాలనీలో మంగళవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానికుల కథనం మేరకు.. పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో పట్టణంలోని పాతపేటకు చెందిన విద్యార్థులు, రఘువీరారెడ్డి కాలనీకి చెందిన విద్యార్థులు కళాశాల వద్ద ఘర్షణ పడడం ఇరు వర్గాల విద్యార్థులు అక్కడి నుండి వెళ్ళిపోవడం జరిగింది. అనంతరం పాతపేటకు చెందిన విద్యార్థులు మరి కొంత మందితో రఘువీరారెడ్డి కాలనీ వద్దకు వచ్చి అక్కడి విద్యార్థులతో మరో మారు ఘర్షణ పడడంతో స్థానికులు వారిని వేరుచేసి పాతపేటకు చెందిన విద్యార్థుల ద్విచక్రవాహనాలను కాలనీ వద్ద పెట్టు కోవడంతో పాతపేటకు చెందిన విద్యార్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసు సిబ్బంది రఘువీరారెడ్డి కాలనీలో విచారణకు వెళ్లగా అక్కడి వారు కాలనీలోకి పోలీసులను రానివ్వకుండా దౌర్జన్యం చేయడంతో పోలీసుల సిబ్బంది స్థానిక సిఐకు సమాచారం అందించారు. దీంతో పలమనేరు సిఐతో పాటు మరో ఇద్దరు సిఐలు, ఎస్‌ఐలతో పాటు సుమారు 20 మంది పోలీసుల సిబ్బంది రఘువీరారెడ్డి కాలనీకి చేరుకున్నారు. అప్పటికి కాలనీ వాసులు పోలీసులను కాలనీకి రానివ్వకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎంతకీ కాలనీ వాసులు పోలీసులకు సహకరించకపోవడంతో పోలీసులను అడ్డుకున్నవారిని, ఘర్షణకు పాల్పడిన వారిని పోలీసు స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టి సిఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రామాల్లో అంటువ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

### -రాష్ట్ర డిప్యూటి డైరక్టర్ డాక్టర్ ఏటి.రామనాధంరావు



తవణంపల్లె, మార్చి 11 ప్రభాతవార్త:

గ్రామాల్లో అంటువ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర డిప్యూటి డైరక్టర్ (మలేరియా వింగ్) డాక్టర్ ఏటి.రామనాధంరావు అన్నారు. మంగళవారం తవణంపల్లె పీహెచ్‌సీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన పీహెచ్‌సీలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. గత మూడు నెలల కాలంలో ఎన్ని జ్వరపీడిత కేసులు నమోదయ్యాయని ఆయన మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంకను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని కె.పట్నం సబ్‌సెంటర్ పరిధిలోని పైపల్లె గ్రామాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా సబ్‌సెంటర్ పరిధిలో ఎవరైనా జ్వరపీడితులు వున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. ఈసందర భంగా ఆయన మాట్లాడుతూ సీజల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. వ్యాధి నిరోధక టీకాలు, మాతా శిశుసందరక్షన కార్యక్రమాలు, పలు రికార్డులను పరిశీలించారు. ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఫైలేరియా జ్వరాల పట్ల గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా వుంచకునే విధంగా ప్రజలకు అవగాహన కలి ్పంచాలని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించే విధంగా చర్యలు చేపట్టాలని రామనాధం రావు సిబ్బందికి సూచించారు. ఆయన వెంట జిల్లా మలేరియా అధికారి బి.వేణుగోపాల్, సబ్ యూనిట్ అధికారి శివసుబ్రమణ్యం, ఎస్.రామకృష్ణ, మండల వైద్యాధికారులు డాక్టర్ టి.ప్రియాంక, పి.వినయ్‌కుమార్, సూపర్‌వైజర్లు శ్రీహరి రాజశేఖర్, నిర్మలమ్మ, ఆరోగ్య కార్యకర్తలు శ్రీనివాసులు, సుబ్రమణ్యంరెడ్డి, ఎల్‌టి శేఖర్. సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యం పెంపుకు కృషి : కలెక్టర్





చిత్తూరు, మార్చి 11 ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల అభ్యసనా సామర్థ్యం పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో మంగళవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ సమగ్రశిక్ష ఎపిసి వెంకటరమణతో కలిసి 5వ తరగతి విద్యార్థుల్లో మాతృభాష తెలుగు, గణితం తదితర పాఠ్యంశాల్లో అభ్యసనా సామర్థ్యాల పెంపుపై మండల విద్యాశాఖ అధికారులు, హెడ్మాస్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం 5 నుండి 6వ తరగతికి వెళ్ళే విద్యార్థులకు తెలుగు, గణితం, ఇంగ్లీషు తదితర పాఠ్యాంశాల్లో కనీస జ్ఞానం వుండేలా హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అలాగే విద్యార్థుల అభ్యసనా సామర్థ్యంపై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు తరచూ చర్చించాలన్నారు. రానున్న 40 రోజుల వ్యవధిలో విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాల న్నారు. విద్యలో వెనుకబడిన 5వ తరగతి విద్యార్థుల జాబితాను మండలాల వారీగా రూపొందించి మండల విద్యాశాఖ అధికారులకు పంపడం జరుగుతుందని, సమగ్ర శిక్ష అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు సమగ్ర ప్రణాళికలు రూపొందించి ముందడుగు వేయాలన్నారు. వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు గుర్తించి వారికి మెరుగైన విద్యను అందించడం ఒక బాధ్యతగా తీసుకోవాలన్నారు. వేసవి సెలవుల్లో సమ్మర్ క్యాంపులు నిర్వహించి విద్యార్థులకు మెరుగైన విద్య అదించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## 14న నారా భువనేశ్వరి కుప్పం పర్యటన



కుప్పం, మార్చి 11 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజి ంగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఈనెల 14వతేది కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. శాంతిపురం మండలం కదిరిముత్తనపల్లిలో ఆరోజు జరిగే కురబ కులస్తుల ఆరాధ్యదైవాలు శ్రీ సిద్ధేశ్వరస్వామి, శ్రీ బీరేశ్వరస్వామి తదితర దేవతల పెద్ద దేవర కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం అక్కడనుంచి బెంగళూరుకు తిరుగుప్రయాణం అవుతారని సమాచారం.


## గ్రామ పంచాయతీ కార్యాలయము, కాణిపాకం

రె.క.నెం.14/2025 **బహిరంగ వేలము ప్రకటన** తేది: 11/03/2025

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఐరాల మండలం, కాణిపాకం గ్రామ పంచాయతీ మరియు కాణికాపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానమునకు సంబందించిన స్థలముల యందు నిలపబడిన వాహనముల నుండి పార్కింగ్ ఫీజు వసూలు వేలము **01-04-2025** నుండి **31-03-2026** వరకు రుసుములు వసూలు చేసుకొను గుత్త హక్కును పొందుటకుగాను కాణిపాకం గ్రామ పంచాయతీ కార్యాలయము నందు **19/03/2025**వ తేది ఉదయం **10.00**గంటల నుండి **11.00** గంటల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. తదుపరి **11.00**గంటల నుండి కాణిపాకం గ్రామ పంచాయతీ కార్యాలయము నందు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. సదరు సీల్డు టెండరు నందు మరియు బహిరంగ వేలము నందు హెచ్చుపాట ఏదైతే దానినే పరిగణలోనికి తీసుకొనబడును. వేలములో పాల్గొనదలచిన వారు మరియు సీల్డు టెండరు దాఖలు చేయువారు రూ.**15,00,000/-**లు డిపాజిట్లు మరియు రూ.**5,00,000/-**లు మదింపు ధృవీకరణపత్రమును, మదింపు ధృవీకరణపత్రము లేని వారు రూ.**20,00,000/-**లు డిపాజిట్ చెల్లించవలయును. డిపాజిట్లు పంచాయతీ కార్యదర్శి, కాణిపాకం వారి పేరుమీద జాతీయ బ్యాంకులు నుండి డిమాండు డ్రాఫ్టు తీసుకుని, కాణిపాకం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచి నందు చెల్లుబాటు అయ్యే విధముగా వేలమునకు ముందు అందజేయవలయును. వేలములో పాల్గొనదలచిన వారు గ్రామ పంచాయతీకి ఎటువంటి బకాలు ఉండరాదు. వేలములు ఖాయపరుచుట గ్రామ పంచాయతీ వారి ఆమోదమునకు లోబడి యుండును. హెచ్చుపాటదారుడు వేలము ముగిసిన ఏడు రోజులలోపుగా డిపాజిట్ పోను మిగిలిన మొత్తమును డిమాండు డ్రాఫ్టు, చలానా రూపములో పంచాయతీ ఖాతాకు చెల్లించవలయును. పార్కింగ్ ఫీజు వసూలు రేట్లు, పార్కింగ్ స్థలముల వివరములు షరతులు మరియు ఇతర విషయములు కార్యాలయపు పనివేళలయందు తెలుసుకొనవచ్చు, ఏ కారణములు తెలుపకనే వేలమును రద్దు చేయుటకు లేదా వాయి వేయుటకు పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారముల కలదు.

**గమనిక:** 1.సీల్డు టెండరు షెడ్యూలు ఖరీదు రూ.**500/-**, 2.సీల్డు టెండరు కొరకు దరఖాస్తు స్వీకరణ తేదీ మరియు సమయము **13/03/2025** మరియు **15/03/2025** ఉదయం **10.00**గంటల నుండి సాయంత్రి **5.00**గంటల వరకు, 3. టెండరు షెడ్యూలు పొందు తేదీ మరియు సమయం **17/03/2025** మరియు **18/03/2025** ఉదయం **10.00** గంటల నుండి సాయంత్రం **5.00**గంట వరకు, 4. టెండరు షెడ్యూలు బాక్సు నందు దాఖలు చేయు తేదీ మరియు **19/03/2025** ఉదయం **10.00** గంటల నుండి **11.00** గంటల వరకు

| | | |
|---|---|---|
| శ్రీమతి ఎన్.కుసుమ కుమారి<br>పంచాయతీ కార్యదర్శి I/C<br>గ్రామ పంచాయతీ, కాణిపాకం<br>ఐరాల (మం), చిత్తూరు జిల్లా | శ్రీ కె.ఎన్.శాంతిసాగర్‌రెడ్డి<br>సర్పంచ్<br>కాణిపాకం గ్రామ పంచాయతీ,<br>ఐరాల (మం), చిత్తూరు జిల్లా | శ్రీ కె.పెంచల కిశోర్<br>కార్యనిర్వాహణ అధికారి మరియు<br>డిప్యూటీ కలెక్టర్ స్వయంభు శ్రీ వరసిద్ధి<br>వినాయకస్వామి దేవస్థానము,<br>కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా |

# యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే సిఎం ఆశయం

**- కడ పి.డి. వికాస్ మర్మత్**
**- జాబ్ మేళాకు పోటెత్తిన నిరుద్యోగ యువత**

కుప్పం, మార్చి 11 ప్రభాతవార్త

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే సిఎం చంద్రబాబునాయుడు ఆశయమని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. మంగళవారం కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ), వన్ఎంవన్‌బి గ్రీన్‌స్కిల్ అకాడమీ కెరీర్ రెడినెస్ సెంటర్ అధ్వర్యంలో కుప్పం కడ కార్యాలయంలో మినీ జాబ్ మేళా నిర్వహించగా జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈసందర్భంగా కడ పిడి మాట్లాడుతూ స్థానిక యువతకు పరిశ్రమల నిపుణులతో కలసి పనిచేసేందుకు మరియు ఉపాధి పొందేందుకు ఉద్యోగ మేళా ఒక వేదికగా ఉపయోగపడుతుందన్నారు. కుప్పాన్ని ఉద్యోగావకాశాల కేంద్రంగా మారే ంందుకు భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కుప్పం, చిత్తూరు ప్రాంతాల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపడ్తామన్నారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్



అంశాలపై తగు శిక్షణ కల్పించడం పట్ల వారిని అభినందించారు. కాగా తయారీ, రిటైల్, ఎలక్ట్రానిక్స్, టెలికాం, బిఎఫ్ఎస్ఐ వంటి సంస్థల ప్రతినిధులు ఇంటర్వ్యూలను నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, తెదేపా రాష్ట్ర నేతలు డా॥ బిఆర్ సురేష్‌బాబు, డా॥ వెంకటేష్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్‌దాము, కౌన్సిలర్ జాకీర్, నేతలు కన్నన్, జనసేన కోఆర్డినేటర్ నరేష్, వన్ఎంవన్‌బి సంస్థ ప్రతినిధులు అభిరామ్, దీపిక, శృతి తదితరులు పాల్గొన్నారు. కాగా సుమారు 700 ఉద్యోగాలకు గాను దాదాపు వెయ్యి మంది దాకా యువతకు ఇ ంటర్వ్యూలకు హాజరు కావడం కన్పించింది.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## విజయం విద్యార్థినికి జాతీయ స్థాయి గుర్తింపు

చిత్తూరురూరల్, మార్చి 11 ప్రభాతవార్త:



చిత్తూరు పట్టణం, నాయుడు బిల్డింగ్‌లోని విజయం సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న కుమారి సంధ్య నోయిడాలోని అమిటి విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అఖిల భారత విశ్వవిద్యాలయాల సాంస్కృతిక సమ్మేళనం నందు మెహందీ విభాగంలో జాతీయస్థాయిలో ద్వితీయ బహుమతి కైవసం చేసుకొందని విద్యాసంస్థల అధినేత డా.ఎం.తేజోమూర్తి తెలిపారు. గత నెలలో నిర్వహించిన కళాశాల స్థాయి, యూనివర్శిటీ స్థాయి పోటీలలలో గెలుపొంది జాతీయస్థాయి బహుమతి సాధించడం తమ విద్యాసంస్థలకు గర్వకారణమని విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ డా. శైలజామూర్తి పేర్కొన్నారు. కాగా జాతీయ స్థాయి బహుమతి పొందిన విద్యార్థినికి అధ్యాపక బృందంతో పాటు తోటి విద్యార్థిని, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## ప్రత్యేక అధికారి విస్తృత తనిఖీలు

పూతలపట్టు, మార్చి 11, ప్రభాతవార్త



మండలం పరిధిలో పి కొత్తకోట గ్రామంలో పూతల పట్టు స్పెషలాఫీసర్ సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చెన్నయ్య అంగన్వాడి సెంటర్, ఎంపీపీ స్కూలు ప్రభుత్వ ఆసుపత్రి పై విస్తృత తనిఖీలు నిర్వహించారు. అంగన్వాడీ సెంటర్లో పిల్లలకు పౌష్టికాహారం ఏమేమి ఇస్తున్నారు, ఎంత మొత్తంలో ఇస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ స్కూల్ నందు విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచాలని మెనూ ప్రకారం పిల్లలకి ఆహారం అందించాలని నేటి పిల్లలే రేపటికి బావి పౌరులని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు ఎలాంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి అని మెడికల్ ఆఫీసర్‌ని అడిగి తెలుసుకున్నారు.

## వాతావరణంకు అనుగుణంగా వ్యవసాయ పనులు

యాదమరి, మార్చి 11 ప్రభాతవార్త:

వాతావరణంకు అనుగుణంగా రైతులు పంటలు సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చరిత అన్నారు. ఎంపిడిఓ కార్యాలయ సమావేశభవనంలో మంగళవారం రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులకు స్కిల్ అప్ డిజిటల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో శిక్షణ అధికారులు నదీమ్, ఆర్‌జె ఉమామహేశ్వరీలు మాట్లాడుతూ రైతు సేవా కేంద్రం సిబ్బంది స్మార్ట్ ఫోన్లను ఉపయోగించి వాతావరణ సమాచారం తెలుసుకుని దీనికి అనుగుణంగా రైతులు వ్యవసాయ పనులు చేపట్టేలా సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. అలాగే వివిధ మార్కెట్లలో పంటల ధరలు తెలుసుకుని ఏ మార్కెట్‌లో అధిక ధర వుందో అక్కడికి వెళ్ళి రైతు విక్రయించుకునేలా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అలాగే రైతులకు వ్యవసాయ సమాచారం అందించే యూటూబ్ ఛానల్స్ అయిన పాడి పంటలు, రైతు నేస్తం, అన్నదాత, రైతు బడి తదితరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ పొందిన రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు గ్రామాల్లోని రైతులకు శిక్షణ ఇవ్వాలని కోరారు.

## ఎన్‌సిడిసిడి సర్వే తనిఖీ చేసిన డిపిఎంఓ డాక్టర్ ప్రవీణ

యాదమరి, మార్చి 11 ప్రభాతవార్త:



మండల పరిధిలో జరుగుతున్న కమ్యూనికబుల్ నాన్ కమ్యూనికల్ డిసిజెస్ సర్వేను జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రవీణ తనిఖీ చేశారు. యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సంతగేటు గ్రామంలో సర్వేను తనిఖీ చేసిన డాక్టర్ ప్రవీణ మాట్లాడుతూ ఎన్‌సిడిసిడి సర్వేపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో సంతగేటు గ్రామంను ఎంచుకుని అక్కడ సర్వే చేపట్టామన్నారు. ఈ సర్వేలో ఇంటి దగ్గర లేని వారిని మృతి చెందిన విధంగా గ్రామం వదలి వెళ్ళినట్లుగా పలు గ్రామాల్లో నమోదు చేస్తున్న నేపథ్యంలో సర్వేను అకస్మికంగా తనిఖీ చేయడానికి వచ్చినట్లు పేర్కొన్నారు. యాదమరి పిహెచ్‌సి పరిధిలోని అన్ని గ్రామాల్లో సర్వేను ఎలాంటి తప్పులు లేకుండా పక్కాగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యామదరి పిహెచ్‌సి సిహెచ్ లక్ష్మీనారాయణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 108 అందుబాటులో లేక గుండెపోటుతో వ్యక్తి మృతి

రొంపిచెర్ల, మార్చి 11, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన రొంపిచెర్లలో 108 అందుబాటులో లేక గుండె పోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన రొంపిచెర్లలో సోమవారం రాత్రి జరిగింది. వివరాలు ఎలా ఉన్నాయి.. రొంపిచెర్ల గ్రామపంచాయతీ, శ్రీరాములు గుడి వీధికి చెందిన బావాజాన్ సోమవారం రాత్రి 8:30 గంటలకు ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేస్తుండగా గుండెపోటుకు గురయ్యాడు. దీంతో 108కు సమాచారం అందించారు. అయితే రొంపిచెర్ల పీహెచ్ సీ లో ఉన్న 108 వాహనం తిరుపతికి వెళ్లడంతో యర్రావారిపాలెం నుంచి 108 వాహనం వచ్చేందుకు ఆలస్యమైంది. దీంతో బావాజాన్‌కు ఆక్సిజన్ అందుకు పోవడంతో ప్రాణాలు వదలాల్సి వచ్చింది. 108లో పీలేరుకు తరలించే లోపే మార్గం మధ్యలోనే మృతి చెందారు. దీంతో చేసేదేమీ లేక కుటుంబ సభ్యులు శవంతో ఇంటికి వెనుతిరిగారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇంటి పెద్ద గుండెపోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. బాధిత కుటుంబ సభ్యులు బోరున వినిపిస్తున్నారు. ప్రభుత్వం మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. రొంపిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటల ఆసుపత్రి అయినా అక్కడ రాత్రిపూట డాక్టర్లు అందు బాటులో ఉండడం లేదు. ఏఎన్ఎం మాత్రమే అందుబాటులో ఉంటారు. రాత్రిపూట అత్యవసర పరిస్థితి లో పాము కాటుకు గురైన, గుండెపోటుకు గురైన సకాలంలో చికిత్స అందక ప్రాణాలు పోతున్నా యి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాత్రిపూట పని చేసేందుకు డాక్టర్ నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

## మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మార్చడమే లక్ష్యంగా

- నేడు కడతో ఫ్ర ంటైయర్ మార్కెట్స్ సంస్థ ఒప్పందం !!

**కుప్పం, మార్చి 11 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గంలో ఔత్సాహిక మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మార్చడమే లక్ష్యంగా కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) అడుగులు ముందుకు వేస్తోంది. ఇప్పటికే హైదరాబాద్‌కు చెందిన అలీప్ సంస్థ ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వారు పెట్టాలనుకున్న యూనిట్లకు సంబంధించి అవగాహన కల్పించడం తో పాటు తగు శిక్షణ కల్పి ంచారు. ప్రస్తుతం తాజాగా మరో సామాజిక వాణిజ్య ప్లాట్‌ఫామ్ సంస్థతో కడ ఒప్పందం కుదుర్చుకోనుంది. రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లో ఉన్న ఫ్రంటైయర్ మార్కెట్స్ సంస్థతో మంగళవారం కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ రాష్ట్ర ప్రభుత్వం తరపున మౌఖిక ఒప్పందం (ఎంఒయు)కుదుర్చుకోనున్నారు. ఈ సంస్థ ద్వారా ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు ఆన్‌లైన్ వాణిజ్య వ్యాపారంలో అడుగులు వేయవచ్చు. స్థానికంగానే దుకాణాలను మహిళా పారిశ్రామికవేత్తలు ఉత్పత్తులు తెప్పించుకుని ఫ్రంటైయర్ మార్కెట్స్ సంస్థ ద్వారా ప్రజలకు అన్ని రకాల నాణ్యమైన ఉత్పత్తులు సరఫరా చేసుకునే అవకాశం కల్పిస్తుంది. గ్రామీణ ప్రాంత ప్రజలు కూడా తమకు అవసరమైన ఉత్పత్తులు డిజిటల్ ఆన్‌లైన్ విధానంలో అందుకునే దిశగా ఫ్రంటైయర్ సంస్థ పనిచేస్తోంది. ఇప్పటికే ఈసంస్థ ద్వారా 18వేలమంది ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు సొంత దుకాణాలు ఏర్పాటుచేసు కున్నారు. కాగా ఫ్రంటైయర్ సంస్థను 2011లో అజైతాషా ఫౌండర్‌గా మారి ప్రారంభించారు. కాగా ఈసంస్థ కార్యకలాపాలను పూర్తిస్థాయిలో మహిళలే నిర్వహించడం విశేష ం.

## సంకల్పచే ఈశ్వరమ్మ, అయూబ్‌లకు సన్మానం

పుంగనూరు రూరల్, మార్చి 11, ప్రభాతవార్త



పట్టణంలోని సంకల్ప సొసైటీ వారి ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఈశ్వరమ్మ, ఆయూబ్ ఖాన్‌లకు మంగళవారం ఘనంగా సన్మాన కార్యక్రమం పట్టణంలో నిర్వహించారు. వైద్యురాలు డాక్టర్ ఈశ్వరమ్మ సమాజ సేవా రంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా డాక్టరేట్ లభించిన సందర్భంలో పి అయూబ్ ఖాన్ సమాజ సేవా రంగంలో చేసిన సేవలను గుర్తించి భారత గౌరవ సమ్మాన్ అవార్డు లభించిన సందర్భంగా పుంగనూరు సంకల్ప సొసైటీ వారు వీరు ఇరువురిని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సంకల్ప సొసైటీ, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ఉపాధిహామీ సామాజిక తనిఖీ బహిరంగ సభ

కుప్పంరూరల్, మార్చి 11 ప్రభాతవార్త

కుప్పం మండలంలో 1-4-2023నుంచి 31-3-2024వరకు జరిగిన ఉపాధిహామీ పనులకు సంబంధించి బుధవారం కుప్పం మండల మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద సామాజిక తనిఖీ బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ విజయదత్ తెలిపారు. ఈసభకు మండలంలో పనులు చేపట్టిన కూలీలు, ఉపాధిసిబ్బంది తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## ఇంటర్ పరీక్షల్లో ముగ్గురు విద్యార్థులు డీబార్

వి.కోట, మార్చి 11 ప్రభాతవార్త

వి.కోట ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో మంగళవారం జరిగిన ఇంటర్ ఫస్టియర్ పరీక్షల్లో ముగ్గురు విద్యార్థులను డీబార్ చేసినట్లు స్క్వాడ్ అధికారులు తెలిపారు. ముగ్గురు విద్యార్థులు ఎకనామిక్స్ పరీక్షలో కాపీ కొడుతూ పట్టుబడ్డారన్నారు.

## అదృశ్యమైన విద్యార్థుల ఆచూకీ లభ్యం

రామకుప్పం, మార్చి 11 ప్రభాతవార్త



మిట్టపల్లి సమీపంలోని గిరిజన గురుకుల పాఠశాల హాస్టల్‌లో ఉంటూ అదృశ్యమైన ఇద్దరు విద్యార్థులు అరుణ్‌కుమార్, కార్తీక్ నాయక్‌ల ఆచూకీ లభ్యమైందని ఎస్సై వెంకట మోహన్ తెలిపారు. హాస్టల్‌నుంచి సోమవారం ఉదయం వచ్చేసిన విద్యార్థులు రామకుప్పంలోని శ్రీ సుబ్ర మణ్యస్వామి ఆలయం వద్దనే రాత్రి వరకు ఉన్నారని చెప్పారు. మంగళవారం వేకువ జాము న ఇద్దరూ వీర్నమలకు బయలు దేరివెళ్తుండగా మార్గమధ్యంలో గురుకులమడుగు గ్రామం వద్ద స్థానికులు గుర్తించి తమకు సమాచారం అందించారన్నారు. వెంటనే విద్యార్థులను తీసుకువచ్చి వారి తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులను గురుకుల పాఠశాలకు అప్పగించినట్లు చెప్పారు.

## ఉచిత కుట్టుశిక్షణకు దరఖాస్తులు చేసుకోండి

శాంతిపురం/రామకుప్పం, మార్చి 11 ప్రభాతవార్త

ఆసక్తికలిగిన మహిళలు ఉచితంగా ప్రభుత్వం తరపున కుట్టుశిక్షణ నేర్చుకునేందుకు దరఖాస్తులు చేసుకోవాలని శాంతిపురం, రామకుప్పం ఎంపిడిఒలు పిఆర్‌కుమార్, మురళీధర్ రెడ్డి వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. బిసి, కాపు, తెలగ, బలిజ, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య కులాలకు చెందిన మహిళలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. శిక్షణ అనంతరం వారికి 75శాతం రాయితీతో కుట్టుమిషన్లు అందించడం జరుగుతుందన్నారు. 18-50 ఏళ్లలోపు మహిళలు ఆధార్, రేషన్‌కార్డు, కులధృవీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## శ్రీ లక్ష్మినరసింహస్వామికి విశేష పూజలు

కల్లూరు, మార్చి 11, ప్రభాతవార్త



పులిచెర్ల మండలంలోని దేవళం పేట శ్రీ లక్ష్మినం సింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆలయ బ్రహ్మోత్సవాల భాగంగా నాలుగో రోజు ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. ఉభయ దారులుగా పాత పేటకు చెందిన మూర్తి, బలిజశెట్టి సంఘం వారు వ్యవహరించారు. ఆలయ ప్రధానార్చకులు అనంత కుమారాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## ఆర్థిక స్వాలంబన దిశగా మహిళలు అడుగులు

- జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్



**చిత్తూరు, మార్చి 11 ప్రభాతవార్త:** తెలుగుదేశం ప్రభుత్వం మహిళల పక్షపాతి అని, సిఎం నారా చంద్రబాబునాయుడు మహిళలు ఆర్థిక సాల్వంబన దిశగా అడుగులు వేసేలా పక్కా చర్యలు తీసుకుం టున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్ అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్ రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్, సప్తగిరి ప్రసాద్‌లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఆర్ రాజన్ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ప్రారంభించడంతో మహిళలకు మంచి రోజులు వచ్చాయని, దేశంలోని మొట్టమొదటిసారిగా స్వర్గీయ ఎన్టీఆర్ కుటుంబ ఆస్తుల్లో మహిళలకు సమాన వాటా కల్పించారన్నారు. స్థానిక సంస్థలు, విద్యాసంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేశారన్నారు. అలాగే సిఎం నారా చంద్రబాబునాయుడు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి వారిలో చైతన్యం, ఆత్మస్థైర్యం కల్పించారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మహిళల ఆర్థిక స్వాలంబన కోసం అనే కార్యక్రమాలు, పథకాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఉమెన్ ఫర్ ఉమెన్ బై ఉమెన్ కార్యక్రమంలో లక్షకు పైగా డ్వాక్రా ఉత్పత్తులను రికార్డు స్థాయిలో విక్రయించడం జరిగిందని, అలాగే మహిళలకు 645.52 కోట్ల రూపాయల రుణాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, తెలుగుదేశం నాయకులు మేషక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు

**యాదమరి, మార్చి 11 ప్రభాతవార్త:** ఎండల తీవ్రత ఎక్కువ కావడంతో ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల ఆరోగ్య సంరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించింది. యాదమరి మండలం మాధవరంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు మంగళవారం వైద్యశాఖ సహకారంతో ఆశా వర్కర్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ బాల, ఆశా వర్కర్లు భూదేవి, గౌతమి, ఫీల్డ్ అసిస్టెంట్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మకు వేలం పాటద్వారా రూ. 1.12కోట్లు ఆదాయం

బోయకొండ(చౌడేపల్లి), మార్చి 11 ప్రభాతవార్త



శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మ ఆలయంలో 2వ రోజున మంగళవారం వివిధ వనరులకు నిర్వహించిన వేలం పాటల ద్వారా రూ. 1,12,15,000లు ఆదాయం సమకూరిందని ఇఒ, ఉపకమీషనర్ ఏకాంబరం తెలిపారు. కొండపై సంవత్సర కాలానికి వేలం పాటలు నిర్వహిం చామన్నారు. కొంపైన క్యాంటీన్, ఐస్‌క్రీమ్, కూల్‌డ్రింక్స్ విక్రయించుకొను హక్కును మల్లికార్జున రూ. 20.90లక్షలు, కొండ కింద క్యాంటీన్, ఐస్‌క్రీమ్, కూల్‌డ్రింక్స్ విక్రయించుకొను హక్కును రామకృష్ణ రూ. 6.35లక్షలు, కొండపైన 4దుకాణాలలో పవిత్ర దారాలు, బొమ్మలు, కలకండ, అమ్మవారి ఫోటోలు వగైరాలు విక్రయించుకొనే హక్కును శివకుమార్ రూ. 69లక్షలు, కోళ్ళు విక్రయించుకొనే హక్కును లవకుమార్ రూ. 6.80లక్షలు, ఫోటోలు తీసుకొనే హక్కును కిరణ్‌కుమార్ రూ. 1.79లక్షలు, కొబ్బరి పైచిప్పలు సేకరించుకొనే హక్కును రామకృష్ణ రూ. 7.40లక్షలు హెచ్చుగా పాడి దక్కించుకొన్నారన్నారు. ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ శశికుమార్, ఆలయ అధికార, అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి : 6గురిపై కేసు నమోదు

చౌడేపల్లి, మార్చి 11 ప్రభాతవార్త



పేకాట స్థావరంపై దాడి చేసి 6గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు... మండలంలోని బోయకొండ నుంచి నిమ్మ నపల్లి వైపు వెళ్ళే మార్గంలో పేకాట ఆడుతు న్నట్లు సమాచారం వచ్చింది. వెంటనే వెళ్ళి దాడి చేయగా అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లి మండలం బండ్లపైకి చెందిన వెంకటేష్, లోకేష్, శ్రీనివాసులు, గాండ్ల శ్రీనివాసులు, గణేష్, చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచాయతీ ఆర్ఆర్‌కాలనీ వై.గణేష్‌లను అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ. 5560లు స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు. కాగా వారిలో వెంకటేష్ పరారీలు వున్నట్లు తెలిపాడు.

## విద్యార్థుల్ని పట్టించుకోక యువత పోరు ఏంటి జగన్

- తెలుగు యువత నేతలు

కుప్పం, మార్చి 11 ప్రభాతవార్త



ఐదేళ్ల పాలనలో విద్యార్థులు, యువతను పట్టించుకోని మాజీ సిఎం జగన్ నేడు యువత పోరు చేపట్టడం దారుణమని రాష్ట్ర తెలుగుయువత ఆర్గనైజింగ్ కార్యదర్శి చెక్కునత్తం మణి, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తన పాలనలో ఫీజు రీఎంబర్స్‌మెంట్, వసతి దీవెన నిధులు సకాలంలో చెల్లించని జగన్ నేడు నిరసనలు చేపట్టడం హాసా స్పదమన్నారు. వైకాపా పాలనలో యువతను గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు చేసి వారి జీవితాలు నాశనం చేశారని విమర్శించారు. గతంలో తెదేపా హయాంలో ఉన్న పథకానికే పేరుమార్చిన జగన్ ప్రచారం చేసుకున్నారని విమర్శించారు. సమావేశంలో ఐటిడి అధ్యక్షుడు రాజే ంద్ర, రవి పాల్గొన్నారు.

## కల్యాణ వెంకన్నకు వైభవంగా గరుడ



పుంగనూరు, మార్చి 11, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి గరుడసేవ నిర్వహించారు. ఆలయ ఇన్స్పెక్టర్ మునీంద్రబాబు ఆధ్వర్యంలో స్వామివారు శ్రీదేవి భూదేవి సమేతంగా ఆభరణాలతో ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. శ్రీ చాముండేశ్వరి అమ్మవారి ఆలయం నుంచి పట్టణ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద

## ఎటిఎంల్లో నగదు నిల్: ఖాతాదారుల ఇక్కట్లు

శ్రీకాళహస్తి, మార్చి 11 ప్రభాతవార్త




శ్రీకాళహస్తిలోని ఎటిఎంలలో నగదు లేక వినియోగదారులు ఇక్కట్లు పడుతు న్నారు. ఓ వైపు స్థానికులు మరో వైపు దూర ప్రాంతాల నుంచి శ్రీకాళహ స్తీశ్వరుని దర్శనానికి ఎటిఎంలమీద ఆధారపడి వచ్చిన వారు ఎటిఎంలలో నగదులేక దుకాణాల వద్ద మనీ ట్రాన్స్‌ఫర్ ఏజెన్సిల మీద ఆధారపడు తున్నారు. అయితే దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతిప్పలు వర్ణనాతీతంగా మారింది. శ్రీకాళహస్తిలోని తేరువీధి, స్వర్ణముఖి స్టాప్, దేవస్థానం, నగరి వీధి, జయరామారావు వీధి, కుమారస్వామి తిప్ప పివిఆర్ పెట్రోల్‌బంకు, బొజ్జల పెట్రోల్‌బంకుల్లో పరిస్థితి ఆగమ్మగోచరంగా మారింది. మొత్తం మీద స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకుల ఎటిఎంలు పని చేయటం లేదు. అక్కడ కార్డును చూపిన వారికి నగదు లేదనే విషయంతో తల్లడిల్లుతున్నారు. ఓ వైపు ప్రభుత్వాలు నగదు రహిత లావాదేవిలకు పిలుపు నిస్తూ నిర్ణయాలు తతీసుకున్నారు. కానీ ఆచరణలో అమలుకు సంబంధించి సరైన నిర్వహణ లేకపోవటంతో లబ్దిదారులు తల్లడిల్లుతున్నారు. తమ బాధలు ఎవరికిచెప్పుకోవాలో తెలియని స్థితి చోటు చేసుకుంది. ఇక పెట్రోల్‌బంకుల వద్ద గల ఎటిఎంలలో కూడా నగదు లేదు. అయితే పివిఆర్ పెట్రోల్ బంకులో మాత్రం నిర్వాహకులు కొందరు తెలిసిన వాళ్ళకు ఎటిఎంలో సొమ్ము రాకున్నా సర్దుబాటు చేస్తున్నారు. కానీ ఇతరుల పరిస్థితి అగమ్యగోచరంగామారింది. పక్కనే ఉన్న కోవనూరు బ్యాంకు ఎటిఎంలో కూడా నగదు లేదు. దాంతో పరిస్థితి ఊహాతీతంగా మారింది.

***టెండర్లలో పేచీ . . .*** ఎటిఎంలలో నగదు లేకపోవటానికి కారణం వ్యవస్థలోని మూడు బ్యాంకులకు సంబంధించిన నగదును పెట్టడానికి ఎజిఎస్ అనే ప్రైవేటు సంస్థకు అప్పగించారు. వారికి మేనేజ్‌మెంట్ మధ్య పేచీ ఏర్పడింది. దాంతో వారు సమ్మెలో వెళ్ళారు. దాంతో మేనేజ్‌మెంట్ ప్రత్యామ్నాయంగా టెండర్లను పిలిచినట్లు తెలిసింది. అయితే టెండర్లు ఖరారు అయ్యే వరకు ఖాతాదారులకు ఎటిఎం వినియోగదారులకు తిప్పలు తప్పవని తెలిసింది.

## రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం



***తిరుపతి కార్పొరేషన్, మార్చి 11, ప్రభాతవార్త*** జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణచారి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం హైవే రోడ్డులో వార్త క్రాస్, ఆర్.సి పురం జంక్షన్ వరకు వాహన తనిఖీలు నిర్వహించారు. రికార్డ్స్ లేనటువంటి 21 ద్విచక్ర వాహనాలు, 1 బోలోరో, 2 కార్లు, 3 ఆటో, మొత్తం 27 వాహనాలను సీజ్ చేసారు. వాహన తనిఖీల్లో భాగంగా వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలన్నారు. ద్విచక్ర వాహనం నడుపునప్పుడు మొబైల్ ఫోన్‌ను ఉపయోగించరాదు. ట్రిపుల్ రైడింగ్ నడపరాదు. మద్యం సేవించి వాహనం నడుపు రాదు. డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలి. మైనర్లకు ద్విచక్ర వాహనం ఇస్తే తండ్రి మీద కేసు అవుతుందని, ట్రాఫిక్ పాయింట్ నందు ట్రాఫిక్ సిగ్నల్‌ని బంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలుసంజీవ్‌కుమార్, భాస్కర్ నాయక్, పురుషోత్తం రెడ్డి ఎస్ఐ ట్రాఫిక్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## చావ చిత్రాన్ని వీక్షించిన బిజెపి నాయకులు



**శ్రీకాళహస్తి, మార్చి 11 ప్రభాతవార్త** పట్టణంలోని ఆర్ఆర్‌థియేటర్‌లో ఏబివిపి, భజరంగ్‌దళ్, బిజెపి కుటుంబసభ్యులతో కలసి చావా చిత్రాన్ని ప్రేక్షకులతో కలసి వీక్షించడం జరిగింది. మహ హిందువుల ఆధార్యదైవం, ఛత్రపతి శివాజీ మహారాజ్ వారసులు, చత్రపతి శివాజీ మహారాజ్ వారసుడు, ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత చరిత్రను చావా చిత్రం ద్వారా నిర్మించి మనందరికీ అందించిన చిత్ర నిర్మాత, దర్శకులు, నటీనటులు అందరికీ పాదాభివందనాలుతెలిపారు. అదేవిధంగ దేశంలోనే కాకుండా ఈచిత్రం ప్రదర్శించి విజయవంతంగా కొనసాగుతోందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా.ఆనంద్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ చంద్రప్ప, పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## అనాధీనం భూముల్లో అక్రమకట్టడాల వద్ద బోర్డులు

.తొట్టంబేడు, మార్చి 11 ప్రభాతవార్త



మండలంలోని చిట్టత్తూరు రెవెన్యూ లెక్క దాఖలా డికెటి భూములు సుమారు 1500 ఎకరాలు ఉన్నాయి. ఈ భూములు శ్రీకాళహస్తి పట్టణానికి ఐదు కిలోమీటర్లు దూరంలో ఉండడంతో స్థానికులు కాకుండా శ్రీకాళహస్తి, తిరుపతి, తిరుత్తణి, చిత్తూరు ఇతర ప్రాంతాల వారు కన్నేసి అనాధీనం భూముల్లో అక్రమ కట్టడాలు కడుతుం టే గత ప్రభుత్వం గత ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ భూములు ఇష్టారాజ్యంగా తమ అనయాయులకు పంచేసింది. నేడు కూటమి ప్రభుత్వ హయాంలో వచ్చిన అధికారులు అక్రమాలను గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా మంగళవారం తొట్టంబేడు తహశీల్దార్ సూచనలతో ఆర్ఐ నాగరాజు, విఆర్ఏలు కలసి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

## ఎస్వీఏ ప్రభుత్వ కళాశాలలో ఈనెల 15న క్యాంపస్ ఇంటర్వ్యూలు

**తొట్టంబేడు, మార్చి 11 ప్రభాతవార్త** ఎస్వీఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రీకాళహస్తి నందు జాబ్‌మేళాను రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంచ్, సిడిఆఫ్, డిఆర్‌డిఏ మరియు జెకెసి సంయుక్త ఆధ్వర్యంలో కళాశాలలో ఈనెల 15న శనివారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ నాగరాజునాయుడు అన్నారు. ఈ జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపెనీలైన గ్రీన్ టక్ ఇండస్ట్రీస్, కోల్మాన్ సర్వీసెస్, డిక్సన్, టెన్నాలజీస్, హావెల్స్, అమెజాన్ డేటా వేర్హౌస్, కాంటినెంటల్ కాఫీ పార్క్ తదితర కంపెనీల్లో ఉద్యోగాలకోసం ఇంటర్వ్యూలు నిర్వహించడుతాయని విద్యార్థులు ఐదోతరగతి లేదా పదోతరగతి లేదా ఇంటర్ లేదా ఐటిఐ లేదా డిప్లొమాలేదా ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత అయిన యువతీ యువకులు అర్హులుఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు ఆధార్‌కార్డు జెరాక్స్ మరియు విద్యార్థతకు సంబందించిన సర్టిఫికెట్లు జిరాక్స్ మరియు బయోడేటా ఫొంతోపాటు కింద ఇచ్చిన రిజిస్ట్రేషన్ లింగ్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకుని ఖచ్చితంగా అడ్మిట్ కార్డుతో జాబ్ మేళాకు హాజరవ్వాలని లోకనాధం , జిల్లా నైపుణ్యాభివృద్ది సంస్థ అధికారి మరియు నాగరాజునాయుడు, ప్రిన్సిపల్ నాగరాజునాయుడు సంయుక్తంగా ఓ ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్ లింకు హెచ్‌టిటిపిఎస్://నాయిపుణ్యం.ఏపి.గవర్న.ఇన్ లేదా వివరాలకు 7989509540. 8919889069 నంబర్లను సంప్రదించాలన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు పైన ఇచ్చిన రిజిస్ట్రేషన్ లింకులో ఆధార్ ఓటిపితో రిజిస్ట్రేషన్ చేసుకుని మరియు మీ ప్రొఫైల్ లాగిన్ అయ్యి అన్ని కంపెనీలకు అప్లై చేసుకుని అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు.

## బూత్ కమిటీ విభాగం అధ్యక్షుడుగా మాధవరెడ్డి



*తిరుపతిరూరల్, మార్చి11 ప్రభాతవార్త:* చంద్రగిరి నియోజకవర్గం బూత్ కమిటీ విభాగం అధ్యక్షుడుగా విడుదల మాధవరెడ్డిని నియమిస్తూ వైసిపి పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. బూత్ కమిటీ విభాగం ఎంపికైన తిరుపతిరూరల్ ఉప మండలాధ్యక్షుడు విడుదల మాధవరెడ్డిని మంగళవారం పలువురు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలుపించుకునే వరకు అహర్నిశలు కష్టపడి పని చేస్తానని తెలిపారు.

## హైవే పై రాంగ్‌రూట్ వాహనాలు స్వాధీనం



**తిరుపతిరూరల్, మార్చి11 ప్రభాతవార్త:** జాతీయ రహదారిలో రాంగ్‌రూట్‌లో వాహనాలు నడిపిన 107 వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకుని, 27 వాహనాలపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, క్రిమినల్ కేసులు పెట్టినట్లు తిరుపతిరూరల్ పోలీసు స్టేషన్ సి.ఐ. చినగోవిందుడు తెలిపారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు రాంగ్‌రూట్‌లో వాహనదారులపై కఠిన చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. జాతీయ రహదారిలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్న విషయం తెల్సిందే. జాతీయ ప్రధాన రహదారిలో రాంగ్‌రూట్‌లో వాహనాలు నడపరాదని, ట్రాఫిక్‌రూల్స్ పాటించి, ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.

## ఆహారం, ఆరోగ్యం పుట్టు పూర్వోత్తరాలపై అవగాహన

తిరుపతి హెల్త్, మార్చి 11 ప్రభాతవార్త :



శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాలలో ఫార్మకాలజీ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్, గుంటూరు వైద్య కళాశాల ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ కె. శంకర్ ఆహారమే ఔషధం అన్న అంశంపై ప్రసంగించారు. ఆహారం, ఆరోగ్యం విషయంలో ఉన్న అనేక అపోహలను, అనారోగ్యాన్ని నివారించడానికి ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన అనేక విషయాలను తెలియజేశారు. రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భారతి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ కిరిటీ, డాక్టర్ ఎం.వెంకటేశ్వర్లు, డాక్టర్ మాధవీలత, డాక్టర్ డీఎస్ మూర్తి, ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ ఆశాలత, ఇతర వైద్య అధ్యాపక సిబ్బంది పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కొత్త యూనిఫారమ్



**శ్రీకాళహస్తి, మార్చి 11 ప్రభాతవార్త** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుంచి కొత్త యూనిఫారం అందించుటకు ప్రభుత్వంకసరత్తు చేస్తుంది. కొత్త విద్యాసంత్సరం జూన్ 12 నుంచి ప్రారంభం కానుంది.ఈ మేరకు ఈ ఏడాది కొత్త డిజైన్‌లో యూనిఫారం అందించుటకు నిర్ణయించినట్లు శాసనసభలో విద్యాశాఖా మంత్రి నారాలోకేష్ ప్రకటించారు.ఏరాజకీయపార్టీలకు సంబంధించిన రంగులు,గుర్తులు లేకుండా యూనిఫారాన్ని రూపొందించినట్లు ప్రకటించటం విద్యావ్యవస్థపై వారికి గల గుర్తింపుకు నిదర్శనం అని శ్రీకాళహస్తి ప్రైవేటు పాఠశాలల శాసనసభ్యులు బొజ్జల వవెంకటసుధీర్‌రెడ్డి అభినందించారు. మొదటి జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యాకిట్లును విడుదల చేయనున్నట్లు ప్రకటించారన్నారు. ఇందులోస్టూడెంట్లకు సంబంధించిన యూనిఫామ్, బ్యాగు, బెల్ట్ అందించుటకు ప్రభుత్వం నిర్ణయించటం అభినందనీయం అని సుధీర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

## మాస్టర్‌ప్లాన్ అమలుకు అడ్డంకిపై అధికారుల దృష్టి



**శ్రీకాళహస్తి, మార్చి 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం అమలు చేసే మాస్టర్‌ప్లాన్‌కుఅ డ్డంగా ఉన్న భవనంపై అధికారులు దృష్టి సారించారు.ఈ నేపధ్యంలో మంగళవారం ఆ భవనానికి సంబంధించిన మెట్లు ఆక్రమణల్లో ఉందని అధికారులు తొలగించారు.దాంతో భవనం యజమాని ఇది అన్యాయమంటూ ఆక్రోశించారు.తనకు రికార్డు ప్రకారం ఉన్న స్థలంలో కూడా 11 అ డుగులు వెనక్కు కట్టుకున్నాను. కానీ అధికారులు కక్షసాధింపుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.శ్రీకాళహస్తీశ్వరాలయం 2017లో మాస్టర్‌ప్లాన్ అమలుకు రూ.120కోట్ల అంచనా ప్రతిపాదనలతో ముందడుగు వేసారు.ఇందుకు మొదట తన ఆస్తిని అప్పగిస్తామంటూ ఓ లాడ్జి యజమాని కిలారి లక్ష్మయ్యనాయుడు సుముఖత తెలిపారు.ఈ మేరకు రాతమూలకంగా కూడా దేవస్థానానికి అందించారు.అయితే నష్టపరిహారం విషయంలో దేవస్థానంకు, యజమానికి పొత్తు కుదరలేదు. దాంతో లక్ష్మయ్యనాయుడు వృత్తి రీత్యా న్యాయవాది అయినందువల్ల కోర్టుల్లో వ్యాజ్యం దాఖలు చేసారు.సుమారు 8 సంవత్సరాలుగా పలుమార్లు స్థానిక నాయకులు కూడా చర్చలు జరుపుతున్నారు. ఒక దశలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమీక్షకు హాజరైన రెవెన్యూ,దేవాదాయశాఖ మంత్రి జిల్లా కలెక్టర్‌కు శివరాత్రి లోపల భవనం తొలగించాలంటూ ఆదేశించారు. అయితే అమలు జరగలేదు.ఇందుకు ప్రాసెస్ ఉంటుందని జిల్లా కలెక్టర్ మంత్రికి వివరించారు.మహాశివరాత్రి పూర్తి కావటంతో అధికారులు రంగంలో దిగారు. అయితే బాధితుని వాదన నష్టపరిహారాన్ని నేటి ధరలకు అనుగుణంగా ఇవ్వాలని కోరుతున్నారు. అయితే అధికారులు మాస్టర్‌ప్లాన్ కోసం కమర్షియల్ భవనాల సేకరణకు ఇచ్చిన ధరను ఇస్తామని చెబుతున్నారు.లేదంటే తాము కోర్టుల్లో వివాదాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వివరిస్తున్నారు. దాంతో సమస్య జటిలంగా మారింది. ఇప్పటికే ఈ పరిసరాల్లో భూసేకరణకు సుమారు రూ.99 కోట్లు చెల్లించారు.ఈ భవనంఒక్కటే అడ్డంకిగా ఉంది. మంగళవారం అధికారులు మెట్లు తొలగించటానికి పూనుకోవటంతో ఇంటి యజమానిలక్ష్మయ్యనాయుడుఇదిఅన్యాయమని తనపై కక్షసాధింపుగా వ్యవహరిస్తున్నారని వాపోతున్నారు.

## ఓరుగంటి సత్రం నూతన కార్యవర్గం



**శ్రీకాళహస్తి, మార్చి 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలోని బజారువీధిలో వెలసిన ఓరుగంటి రామలింగయ్య శ్రేష్టి మరియు మంగమ్మ ఛారిటీస్‌కు సంబంధించిన పరిపాలనకు నూతన కమిటిని ఎన్నుకున్నారు. మంగళవారం నూతన కమిటి సమావేశం అయి ప్రమాణ స్వీకారం చేసారు.గౌరవాధ్యక్షులు కోటిలింగాల దయాగుప్తా అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నూతన పాలకమండలి ఛైర్మెన్‌గా కోటిలింగాల శశిధర్‌ను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ముందుగా ఆలయంలో కలశ స్థాపన గావించి వాసవి అమ్మవారి చిత్రపటానికి విశేష పూజలు నిర్వహించారు. నూతన కమిటి సభ్యులుగా ఏ.బాలాజికృష్ణ, ఎంజే స్వరూప్‌లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఛైర్మెన్ శశిధర్,స్వరూప్ మాట్లాడుతు తమపై సత్రం బాధ్యతలు కల్పించారని ఆర్యవైశ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ ఛారిటబుల్ ట్రస్టు అభివృద్ధికి ట్రస్టు సారథ్యంలో నిర్వహించే సత్రం సామాన్యులకు అందుబాటులో తీసుకువస్తామన్నారు. పట్టణ నడిబొడ్డులో ఉన్నఈ ఆర్యవైశ్య సత్రాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్యభక్తులకు అందుబాటులో ఉంచుతామని వివరించారు.ఈ కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘానికి చెందిన సురేంద్రబాబు,ఐతా చిరంజీవి,బచ్చునాగేశ్వరరావు,కె.పి దయానంద,జూలుగంటి మురళి,ఊటుకూరు రమేష్,పొట్టి రాజా,కార్తీక్,ఎంకె.బాలాజి, భాస్కర్,శేఖర్ బాలాజి,జగదీష్,లక్ష్మీపతి జూలుగంటి సుబ్బారావు,తులసీకృష్ణ తదితరులు హాజరయ్యారు.

## పిళ్ళారి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు కిట్లు

శ్రీకాళహస్తిరూరల్, మార్చి 11 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం శ్రీకాళహస్తికి చెందిన పిళ్ళారి ఫౌండేషన్ సారథ్యంలో విద్యాసామగ్రి కిట్లును అందించారు. ఫౌండేషన్ నిర్వాహకులు అమరావతి సారథ్యంలో పదవ తరగతి విద్యార్థులకు కిట్లును అందించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గుడ్ లక్ చెబుతూ విద్యాసామగ్రిని అందించారు.కిట్‌లో ప్యాడ్,పెన్సిల్,పెన్‌లను అందజేసారు.ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు రమేష్‌బాబు,ఉపాధ్యాయులులలితా నాగరాజు,వినోద్ కుమార్, చిరంజీవులు,నరసింహయ్య,సుబ్రమణ్యం శర్మ, కిరణ్‌కుమార్,దావూద్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పరశురామేశ్వరాలయంలో జాయింట్ కలెక్టర్

**శ్రీకాళహస్తిరూరల్, మార్చి 11 ప్రభాతవార్త**



గుడిమల్లంలో వెలసిన ఆనందవల్లి సమేత పరశురామేశ్వరా లయంలో మంగళవారం కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవి కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు.వారికి ఆలయ మహాద్వారం వద్ద ఛైర్మెన్ బత్తల గిరిబాబునాయుడు,ఇఓ రామచంద్రా౦ ౦డ్డి,వేదపండితులతో స్వాగతం పలికారు.ఈ మేరకు దర్శనం ఏర్పాటు చేసారు. ఇతర ఆలయాల కన్నా భిన్నంగా ఉన్న పరశురామేశ్వరాలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు.పురావస్తు శాఖ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు వివరించారు.దర్శనానంతరం వారికి ఆలయ మర్యాదలతో తీర్థ ప్రసాదాలు అందించారు.

## మామిడి రైతులకు 50 శాతంతో పండ్ల కవర్లు - జిల్లా ఉద్యాన అధికారి



*పుత్తూరురూరల్, మార్చి 11 ప్రభాతవార్త:* పుత్తూరు మార్కెట్‌యార్డులో పుత్తూరు, వడమాలపేట, నారాయణవనం మండలాల మామిడి రైతులకు ఉద్యానశాఖ మామిడి సస్యరక్షణ, ఫల సంరక్షణ, మార్కెటింగ్ మీద శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యాన అధికారి దశరథరామిరెడ్డి, డ్రిప్ పీడీ సతీష్, ఉద్యాన శాస్త్రవేత్త రంజిత్, అగ్రికల్చర్ ఏడీ రమేష్, ఉద్యాన అధికారి సౌజన్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి దశరథరామిరెడ్డి మాట్లాడుతూ ఉద్యాన రైతులకు అందుబాటులో ఉన్న మామిడి పండ్ల, పవర్ ట్రైలర్లు, పామాయిల్ మొక్కలు రాయితీలను ఉద్యాన రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మామిడి రైతులకు ఉద్యానశాఖ పండ్ల కవర్లు 50 శాతం రాయితీతో ఇస్తున్నారని, ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా రైతు సంఘాలు ఏర్పాటు కావాలని పేర్కొన్నారు. మామిడి రైతులకు పండ్లకు చుట్టే కవర్లు ఉద్యానశాఖలో అందుబాటులో ఉందని కావాల్సిన రైతులు పట్టా పాసు పుస్తకం, ఆధార్, బ్యాంకు జిరాక్స్ రైతు సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏపీ పద్మశాలి కార్పొరేషన్, ఉపాధ్యక్షుడు గంజిమాధవయ్య, వ్యవసాయ అధికా రులు, రైతులు పాల్గొన్నారు.

## నగరి యువకునికి సామాజిక సేవలో డాక్టరేట్



*నగరి, మార్చి 11 ప్రభాతవార్త:* నగరి పట్టణానికి చెందిన డి.సుశీల్ భారత్ వర్చువల్ యూనివర్సిటీ ఫార్‌పీస్‌అండ్ ఎడ్యుకేషన్ నుంచి సామాజిక సేవకు గాను డాక్టరేట్ అందుకున్నారు. ఎంఎస్ చేసి అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉన్న సుశీల్ స్వదేశంలోని పలువురికి విద్యార్జనకు, క్రీడల్లో రాణించడానికి సహకరించడంతో పాటు, అనారోగ్యం పాలైన వారికి సాయం అందిస్తూ సామాజిక సేవ చేస్తుండడాన్ని గుర్తించిన భారత్ వర్చువల్ యూనివర్సిటీ ఫార్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ ఆయనకు సామాజిక సేవలో డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. బెంగళూరులో యూనివర్సిటీ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును అందుకున్నారు. అతి చిన్న వయసులో ఈ అవార్డు అందుకున్న యువకుడు కావడంతో పలువురు ఆయనకి ప్రశంసలు అందజేశారు.

## సాయినగర్ నుండి మద్యం షాపు తొలగింపు

**తిరుపతిరూరల్, మార్చి11 ప్రభాతవార్త:** తిరుపతిరూరల్ సాయినగర్‌లో ఏర్పాటు చేసిన గీతకులాల మద్యం షాపును వెరొకచోటికి మార్పు చేయుటకు లైసెన్స్‌దారుడికి నోటీసు జారీ చేసినట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కె.నాగమల్లేశ్వరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి జిల్లా పరిధిలో మొత్తం 23 మద్యంషాపులు గీత కులాలవారికి కేటాయించినట్లు తెలిపారు. అందులో తిరుపతిరూరల్ మండలం గెజిట్ సీరియల్ నెం.టిపిటి/జికె/20 నందు నోటిపై చేయబడిన మద్యం షాపు లాటరీ పద్ధతి ద్వారా కేటాయించబడినట్లు తెలిపారు. సదరు గీతకులాల మద్యంషాపును తిరుపతిరూరల్ మండలం సాయినగర్‌లో ఫ్రెండ్లీ వైన్స్ పేరుతో మద్యంషాపును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధికారిక కారణాల దృష్ట్యా సదరు మద్యం షాపును మార్పు చేయుటకుగాను లైసెన్స్‌దారుడికి నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. జనవాసాల మధ్య వైన్స్ షాపు వద్దే వద్దని స్థానికుల నుండి పెద్దఎత్తున అందోళనలు, నిరసనలు వచ్చిన సంగతి తెల్సిందే. అవిలాల సాయినగర్ నుండి మద్యం షాపును తొలగింపబడునని అధికారికంగా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి నాగమల్లేశ్వరరెడ్డి తెలిపారు.

## విజయపురంలో యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ



**విజయపురం మార్చి 11 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన విజయపురంలో మంగళవారం వైసీపీ నాయకులు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పార్టీ ఆదేశాల మేరకు యువత పోరు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఫీజు రాయితీ సక్రమంగా రాకపోవడంతో యువత ఉన్నత చదువులు చదువుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని వారి కోసం పోరాటం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు శివరాజు, రాష్ట్రవైసీపీ రైతు విభాగం కార్యదర్శి గుణశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మంజు బాలాజీ, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గోవర్ధన్‌నాయుడు,నాయకులు సతీష్‌యాదవ్, ప్రసన్నకుమార్, ప్రతాప్‌రాజు, శేఖర్‌రాజు, రమేష్‌రెడ్డి, జిల్లు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలు సర్పంచ్‌ల ఆధీనంలో పనిచేయాలి



*విజయపురం, మార్చి 11 ప్రభాతవార్త:* సచివాలయాలు సర్పంచ్‌ల ఆధీనంలో పని చేయాలని గ్రామ సచివాలయాల శాఖ మంత్రిని దోలా బాల వీరాంజనేయులును అమరావతి సచివాలయంలో మంగళవారం రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వై.వి.బి.రాజేంద్రప్రసాద్, ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చుక్కా ధనంజయయాదవ్ మాట్లాడుతూ పంచాయతీ సర్పంచ్‌లకు అధికారాలను రోజు రోజుకు కాల రాస్తున్నారని,పంచాయతీ వ్యవస్థలోని సిబ్బందులను వేరు విధులు నిర్వహించమని పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని ఈ విషయమై స్పందించాలని కోరారు. అనంతరం ఆయనను శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి ముత్యాలరావు, పంచాయతీ రాజ్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, పలువురు పంచాయతీ రాజ్ ఛాంబర్ నాయకులు పాల్గొన్నారు.

## రాజకీయ ప్రాధాన్యత పెరిగనప్పుడే స్త్రీకి సమానత్వం



**తిరుపతి విద్య, మార్చి 11 ప్రభాతవార్త** మహిళలకు రాజకీయ ప్రాధాన్యత పెరినప్పుడే సమాజంలో స్త్రీకి సమానత్వం నిర్మితమవుతుందని వీసీ సిహెచ్ అప్పారావు అభిప్రాయపడ్డారు. ఎస్వీయూ ఉమెన్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో గత వారం రోజులుగా జరిగిన మహిళా దినోత్సవ వేడుకలు మంగళవారం ముగిశాయి.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ సాంకేతిక యుగంలోనూ మహిళలపై వివక్ష తగదన్నారు.సమాజంలో ఇప్పటికే కొంత మార్పు వచ్చిందని, మరింత మార్పు రావాల్సి అవసరం ఉందన్నారు.రిజిస్ట్రార్ భూపతి నాయుడు మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ఉపయోగించి సోషల్ మీడియాలో మహిళల పట్ల అభ్యంతరకర పోస్టులు పెడుతుండటం దారుణమని,వాటి వ్యాప్తి నిరోధానికి ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవడం శుభపరిణామన్నారు. ఇందులో భాగంగా చిత్ర లేఖనం,వక్తృత్వ పోటీలు,ఎగ్జిబిషన్,లింగ సమానత్వం,హింసలపై విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ సాయి సుజాత,డీఎస్పీ శ్రీలత,ప్రొఫెసర్ భాస్కరరెడ్డి,డాక్టర్ రమణ, డాక్టర్ రాజేశ్వరి, అధ్యాపకులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

## అలిపిరిలో ఎండ ఉపశమానానికి చలువపందిళ్ళు



తిరుపతి,మార్చి 11ప్రభాతవార్త: శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులకు అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద నిరీక్షించేందుకు వీలుగా చలువపందిళ్ళు ఏర్పాటుచేశారు. తిరుమలకు అలిపిరి తనిఖీ కేంద్రం ప్రధాన ప్రవేశద్వారం. ఇక్కడ వాహనాలను, భక్తుల లగేజీలను తనిఖీ చేసుకుని ఆ తరువాత తిరుమలకు రావాలి. తనిఖీ కేంద్రం వద్ద వాహనాలు, ఆర్టీసి బస్సులు దిగిన భక్తులు కొంత సమయం వేచివుండాల్సి వస్తుంది. ఇందుకు ఎండకు ఇబ్బంది లేకుండా చలువపందిళ్ళను టిటిడి ఇంజనీరింగ్ అధికారులు ఏర్పాటుచేశారు.

## కొరమేనుగుంటలో ట్రాఫిక్ నియంత్రణ

-స్థానికుల కోరికతో బారికేడ్లు



**తిరుపతి కార్పొరేషన్, మార్చి 11 ప్రభాతవార్త:** తిరుపతినగరానికి సమీపంలోనే ఉన్న కొరమేనుగుంటలో నివాసముంటున్న ప్రజలు వాహనాల రాకపోకలతో, వేగంతో ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ మాస్టర్‌ప్లాన్ రోడ్డుకూడా ఉండటం తో వాహనదారులు వేగంగా దూసుకెళు తున్నారు.అంతేగాక ద్విచక్రవాహనదారులు పాదచారులపైకి, చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలపైకి దూసుకెళ్ళి ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ నేపధ్యంలో స్థానికులు ఎస్పీ హర్షవర్ధన్‌రాజును కలసి ట్రాఫిక్ సమస్య విన్నవించారు ఎస్పీ ఆదేశాలతో తిరుపతిఈస్టుసిఐరామకృష్ణసిబ్బందితోఅక్కడకు ేరుకుని వాహ నాలవేగనియంత్రణకుబారీకేడ్లుఏర్పాటు చేశారు. అంతేగాకపాదచారులకుఅసౌకర్యం లేకుండా చూడనున్నారు.

## అనంతకృష్ణశర్మకు రంగస్థలి నివాళులు



తిరుపతి(రవాణ),మార్చి 11 ప్రభాతవార్త: సాహితీవేత్త, సంగీత కళానిధి రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ వర్ధంతిని రాయలసీమ రంగస్థలి కళాకారులు మంగళవారం జరుపుకున్నారు. రంగస్థలి కార్యాలయంలో ఆయన చిత్రపటం ఉంచి పుష్పాంజలి ఘటించారు. తండ్రి ద్వారా తెలుగుసాహిత్యాన్ని అవపోసనపోసి సంస్కృత అవధానంలో మైసూరు కళాశాలలో విద్యకొనసాగించి అక్కడే అధ్యాపకులుగా 34సంవత్సరాలు పనిచేశారన్నారు. ఆయన టిటిడి ఆహ్వానం మేరకు అన్నమాచార్య రచించిన తాళపత్ర గ్రంధాలను పరిశీలన చేసి మహనీయులందరికీ ఆదర్శప్రాయుడయ్యారని రాళ్ళపల్లిని రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, చిత్రపు హనుమంతరావు, భాగవతుల జయలక్ష్మి, పొనగంటి భాస్కర్ తదితరులు నివాళులర్పించారు.

# తిరుపతి డివిజన్

## నేడు కేవీబీ పురంలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కేవీబీ పురం, మార్చి 11 ప్రభాతవార్త:** బుధవారం వైసీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేవీబీ పురం మండల కేంద్రంలోని మహానేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద పార్టీ జెండాను ఎగురవేసి మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసే కార్యక్రమం జరుగుతుందని వైసీపీ పార్టీ అధ్యక్షుడు గవర్ల కృష్ణయ్య తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి ఎంపీపీ, జడ్పీటీసీ, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, మాజీ స్టేట్ డైరెక్టర్లు, మాజీ సింగిల్‌విండో చైర్మన్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సోషల్ మీడియా కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విలేకరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఆరోగ్య సేవలపై ఉన్నత స్థాయి సమీక్ష



*పాకాల, మార్చి 11, ప్రభాతవార్త* గ్రామీణ ప్రాంతాల్లో అందిస్తున్న ఆరోగ్య సేవలపై డీపీఎంవో శ్రీనివాసులు మంగళవారం సమీక్ష నిర్వహించారు. దామలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన గర్భవతులు, బాలింతలకు అందిస్తున్న సేవలతో పాటు చిన్నపిల్లల టీకాల వివరాలను పరిశీలించారు. క్షేత్రస్థాయి పురోగతి వివరాలను ఆశాలు, ఏఎన్ఎంలు ఈ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం ఆసుపత్రిలో రికార్డులను ఆయన పరిశీలించారు.వైద్యాధికారి రవిరామ్, డీపీవో ప్రకాష్, పర్యవేక్షకులు నరేష్బాబు, అంజలీదేవి, గణాంకాధికారి నాగేంద్రకుమార్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ ఐసెట్ కు రేపటి నుంచి ధరఖాస్తులు ఆహ్వానం.

తిరుపతి విద్య మార్చి 11 ప్రభాత వార్త

ఏపీ ఐసెట్ నోటిఫికేషన్ విడుదలైంది.2025-26వ విద్యాసంవత్సరానికి సంబంధించి ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో అడ్మిషన్ల కోసం నిర్వహించే ఏపీఐసెట్ పరీక్షకు గురువారం నుంచి ఏప్రిల్ 9వ తేదీవరకు ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.మే 7వతేదీన పరీక్ష నిర్వహించనున్నారు.

## 18 వరకు డిగ్రీ సెమిస్టర్ ఫీజు గడువు పొడిగింపు

తిరుపతి విద్య మార్చి 11 ప్రభాత వార్త

ఎస్వీయూ పరిధిలో డిగ్రీ, 2,4,6వ సెమిస్టర్లకు సంబంధించి పరీక్ష ఫీజును విద్యార్థుల అభ్యర్థనమేరకు ఈనెల 16వరకు పొడిగించినట్లు వర్సిటీ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10వతేదీకి ఫీజు గడువు ముగియడంతో విద్యార్థుల,కళాశాల అభ్యర్థన మేరకు పొడిగించినట్లు తెలియజేశారు.

## నేటికీ స్త్రీ పట్ల వివక్ష కొనసాగడం విచారకరం

తిరుపతి విద్య మార్చి 11 ప్రభాత వార్త

మహిళలు ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాలలో రాణిస్తున్నప్పటికీ నేటికీ స్త్రీల పట్ల వివక్షత కొనసాగుతుందడటం విచారకరమని ఎస్వీ ఆర్ట్స్ కళాశాల తెలుగు శాఖాధ్యక్షులు డాక్టర్ ఎన్ భీమన్న ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం పద్మావతి మహిళా వర్సిటీ తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ కటాక్షమ్మ పాల్ రాజ్ ధర్మనిధి ఉపన్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ధనానికి లక్ష్మీదేవిని,శక్తికి పార్వతిని,విద్యకి సరస్వతిని నిదర్శనంగా చూపించినా ఆధునిక యుగంలో స్త్రీలకు ఇంకా సమస్యలు ఎదురవుతూనే ఉన్నాయ న్నారు. దళిత సాహిత్యాన్ని వినాలంటే సాంఘికదృక్పథం ఉండాలని,పూర్వం దళితులు అనుభవించిన జీవనం ఎంతో బాధాకరమన్నారు. ఆచార్య కొలకలూరి ఇనాక్ దళిత స్త్రీలు వారి జీవనంలో ఎదుర్కొన్న సమస్య లను అక్షరీకరించారన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు విభాగం అధ్యక్షులు కొలకలూరి మధుజ్యోతి, డాక్టర్ వై సుభాషిణి, డాక్టర్ యువ శ్రీ, లక్ష్మీప్రియ,పరిశోధక విద్యార్థినులు,తెలుగు, ఆంగ్ల శాఖల విద్యార్థినులు పాల్గొన్నారు.

## వైభవంగా అంకమ్మ, పుల్లమ్మ మండల పూజ

రామచంద్రాపురం, మార్చి 11 ప్రభాతవార్త:



బ్రాహ్మణ కాల్వ సమీపంలోని శ్రీ అంకమ్మ, శ్రీ పుల్లమ్మలకు మంగళవారం గ్రామస్థులు మండల పూజ వైభవంగా నిర్వహించారు. అమ్మవార్ల ఆలయాన్ని గడిపూడి కుటుంబ సభ్యులు నూతనంగా పునర్మించారు. అమ్మవార్లకు రావిళ్ళ ప్రజ్ఞ, ప్రతిభలు మకర తోరణాలు విరాళంగా అందజేశారు. ఈ నేపధ్యంలో శ్రీఅంకమ్మకు వేదమంత్రోచ్ఛారణల నడుమ వేదపండితులు కళ్యాణ తంతు పూర్తిచేశారు. కళ్యాణోత్సవానికి విచ్చేసిన మహిళలకు గడిపూడి జగదీష్ చౌదరి, చంద్రశేఖర్‌లు పసుపు కుంకుమలు అందజేశారు.

## ఎన్ఆర్ఈజిఎస్ సామాజిక తనిఖీ గ్రామసభలు

రామచంద్రాపురం, మార్చి 11 ప్రభాతవార్త:



ఎన్ఆర్ఈజిఎస్‌లో గత ఏడాది జరిగిన ఉపాధిహామీ పనులను సామాజిక తనిఖీల బృందం తనిఖీలు నిర్వహిస్తుంది. ఈ తనిఖీలలో భాగంగా నెత్తకుప్పం రచ్చబండ వద్ద గ్రామసభను నిర్వహించారు. ఎస్ఆర్‌పి వెంకయ్య, ఈఆర్‌పి రవిశంకర్‌లు పంచాయతీ పరిధిలో జరిగిన 64 పనులకు గానూ రూ.23 లక్షలకు తనిఖీలు చేపట్టారు. ప్రతి ఇంటికీ వెళ్ళి లబ్దిదారులను విచారణ చేశారు. పూర్తి వివరాలను త్వరలో ఎంపిడిఓ కార్యాలయంలో జరిగే బహిరంగ సభలో వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ హంసవేణి, జెఈ మమత, టిఏ ఆరోగ్య, ఎఫ్ఏ పురుషోత్తం, టిడిపి నాయకుడు జెడి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించండి..!

పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు చినబాబు



**రామచంద్రాపురం, మార్చి 11 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని సొరకాయల పాళ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు చినబాబు కోరారు. సొరకాయల పాళ్యం, జడ్పీహెచ్ఎస్‌కు తిరుపతికి చెందిన ప్రొఫెషనల్ కొరియర్ రామినేని బాబు డెస్కులను వితరణ చేసే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులు కూర్చోవడానికి ఈ డెస్కులు సౌకర్యవంతంగా వుంటాయన్నారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు అందించిన సహాయ సహకారాలను కొనియాడారు. డెస్కులు వితరణ చేసిన దాత బాబుకు పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి మధుసూదన్, కోశాధికారి మునిచంద్ర నాయుడు, పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు జి.సుధ దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయవేలు, టిడిపి నాయకులు వసంత కుమార్, గిరి, నరశింహా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడుగా "నిరంజన్ రెడ్డి"

రామచంద్రాపురం, మార్చి 11 ప్రభాతవార్త:



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడుగా నెమళ్ళగుంట పల్లికి చెందిన బోడిరెడ్డి నిరంజన్ రెడ్డిని నియమిస్తూ మాజీ ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆర్‌సి పురంలో విలేకరులతో మాట్లాడుతూ వైసిపిలో యువతకు తగిన లభిస్తుందన్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తప్పక గుర్తింపు లభిస్తుందన్నారు. నియోజకవర్గంలో వర్తక, వాణిజ్య రంగాలలో వున్న ప్రతి ఒక్కరినీ కలుపుకుని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. తనకు పదవి రావడానికి సహకరించిన తుడా మాజీ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, రామచంద్రాపురం వైసిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలం నుండి బోడిరెడ్డి నిరంజన్ రెడ్డికి అభినందనలు వెల్లువెత్తాయి.

## నగరిలో హానికర ప్లాస్టిక్‌పై ఉక్కుపాదం : కమిషనర్



*నగరి, మార్చి 11 ప్రభాతవార్త:* మున్సిపల్‌పరిధిలో వాడకంలో ఉన్న హానికర ప్లాస్టిక్ వస్తువులను నగరి మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని నిర్వహించిన తనిఖీలో భాగంగా దుకాణాల్లో వాడే హానికర ప్లాస్టిక్ కవర్లు, గ్రామస్తులు, ప్లేట్లు స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనంచేసుకున్నప్లాస్టిక్ వస్తువులు సుమారు 20 కేజీలు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రూ.5 వేలు జరిమానా విధించినట్టు ఆయన పేర్కొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై దాడి - సీఐ

**నాగలాపురం, మార్చి 11 ప్రభాతవార్త:** నాగలాపురం మండలంలోని ఎస్ఎస్ పురం గ్రామానికి చెందిన బీడు బంజర భూమిలో ఇసుక అక్రమ రవాణా కారులు అనధికారికంగా ఇసుకను నిల్వ ఉంచి, రాత్రి సమయాల్లో తమిళనాడుకు తరలిస్తున్నారనే నేపథ్యంలో మంగళవారం సీఐ మురళీనాయుడుకు అందిన పక్కా సమాచారం మేరకు ఈ అనాధికారిక ఇసుక నిల్వపై దాడి చేసి సుమారు 15 యూనిట్ల ఇసుకను సీజ్ చేశారు. ఈ ప్రాంతాన్ని పరిశీలించిన సీఐ బృందం ఇసుక అక్రమ రావాణా గత కొద్ది కాలంగా ఇక్కడ నిర్వహిస్తున్నట్టు ఆనవాలు గుర్తించడంతో ఈ ఇసుక అక్రమ రవాణాలకు పాల్పడుతున్న వారిని గూర్చి దర్యాప్తు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. సీజ్ చేసిన ఇసుక నిల్వను నాగలాపురం రెవెన్యూ అధికారులకు అప్పగించారు. కార్యక్రమంలో సత్యవేడు ఎస్ఐ రామస్వామి, నాగలాపురం ఎస్ఐ సునీల్, వీఆర్‌వోలు మహేష్, చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది ఎల్.కృష్ణ పాల్గొన్నారు.

## ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో ప్రాంగణ ఎంపికలు




కోట, మార్చి 11 ప్రభాతవార్త: కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో మంగళ వారం ఫైనలియర్ చదువుతున్న మెకానికల్, ఎలక్ట్రికల్ విద్యార్థులకు అసలీ మోడి మెటీరి యల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. మొదటగా వర్చువల్ ఎంపికలకు 37మంది హాజరయ్యారు. వారిలో పదిమంది విద్యార్థులు టెక్నికల్ రౌండ్‌కు ఎంపికయ్యారు. అనంతరం హెచ్‌ఆర్ రౌండ్‌లో నలుగురు, జూనియర్ ఎగ్జిక్యూటివ్ ప్రొడక్షన్‌కు మరో ఇద్దరు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయ కుమార్‌రెడ్డి తెలిపారు. వీరికి వార్షిక వేతనం రూ.3 లక్షల నుంచి రూ.4లక్షల వరకు ఉంటుందని ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్‌కిషందర్ తెలిపారు.ఎంపికైన విద్యార్థులను డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి అభినందించారు.

## స్వర్ణముఖికి తెలుగుగంగ నుంచి 2 టిఎంసిల కావాలి

**- అసెంబ్లీలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ**



సూళ్లూరుపేట, మార్చి 11 ప్రభాతవార్త: సూళ్లూరుపేట, గూడూరు నియోజక వర్గాల పరివాహక ప్రాంతాల ప్రజల మంచినీటి, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఏటా 2 టిఎంసిల తెలుగుగంగ నీటిని స్వర్ణముఖి నదికి విడుదల చేయాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మంగళ వారం అసెంబ్లీలో ఇరిగేషన్‌శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పెళ్లకూరు, నాయుడుపేటతో పాటు చిట్టమూరు, వాకాడు మండలాల్లో స్వర్ణముఖి నది ప్రవహిస్తూ ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు, మంచినీరు అందించే వనరుగా ఉపయోగపడుతుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని వేసవి కాలంలో 2టిఎంసిల తెలుగుగంగ నీటిని విడుదల చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని ఆమె తెలిపారు. స్వర్ణముఖికి నీరు వస్తే భూగర్భ జలాలు అభివృద్ధి చెందడమే కాకుండా ఈ ప్రాంత ప్రజలకు మంచినీటి ఎద్దడి ఉండదని ఆమె చెప్పారు. పరిశీలించి న్యాయం చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

# గూడూరు డివిజన్

## ప్రధాన మంత్రి పంటల బీమా అమలుకు చర్యలేవి?

**- తిరుపతి పార్లమెంటు పరిధి వివరాలు ఇవ్వండి**

**- లోక్ సభలో ఎంపీ గురుమూర్తి ప్రశ్న**



వెంకటగిరి, మార్చి 11 ప్రభాతవార్త: తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గంలో ప్రధాన మంత్రి పంటల బీమా యోజన కింద రైతుల నమోదు, ఎదురవుతున్న సమస్యలు, అమలులో ఎదురవుతున్న సవాళ్ళు, సరిగా అమలు చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి మంగళవారం లోక్‌సభలో ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామనాథ్ ఠాకూర్ గారు సమాధానం ఇచ్చారు. తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గంలో ప్రధాన మంత్రి పంటల బీమా యోజన, మార్పు చేయబడిన వాతావరణ ఆధారిత పంట బీమా పథకం (ఆర్.డబ్లు.బి.సి.ఐ.ఎస్) కింద 2.63 లక్షల మంది రైతులు తమ పంటలకు బీమా నమోదు చేసుకున్నారని తెలిపారు. సంవత్సరాల వారీగా ఈ పథకం కోసం నమోదు చేసుకొన్న రైతుల వివరాలు తెలుపుతూ 202223 సంవత్స రంలో 1,09,865 మంది రైతులు 1,16,895 హెక్టార్ల భూబాగానికి నమోదు చేసుకొన్నారని, 2023-24 సంవత్సరంలో 1,18,880 మంది రైతులు 1,42,695 హెక్టార్ల భూబాగానికి నమోదు చేసుకొన్నారని తెలిపారు. కాగా 2024-25 ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 35,553మంది రైతులు 45,507 హెక్టార్ల భూబాగానికి నమోదు చేసుకొన్నారని తెలియజేశారు. ఈ పథకం కింద వరి, వేరుశెనగ, సజ్జలు, ప్రత్తి, పెసలు, మొదలగు పంటలకు బీమా అందించ బడుతుందని తెలియజేశారు. రైతులకు అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు, నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ఇదిలా ఉండగా 2024 -25 రబీ సీజన్ నుండి పథకం కోసం రైతులు వారే స్వచ్ఛందంగా నమోదు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.

## పోషణ బీ పడాయి బీ శిక్షణ కార్యక్రమం



గూడూరు, మార్చి 11 ప్రభాతవార్త : గూడూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో గూడూరు అర్బన్‌నకు సంబంధించిన అంగన్‌వాడి కార్యకర్తలకు పోషణ బీ పడాయి బీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జానకిరాం పేట గిరిజన గురుకుల పాఠశాల నందు సిడిపిఓ ఎస్‌కె మెహబూబి, ఎంఈఓ కాంచన, పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెండు బ్యాచ్‌లుగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నారు. శిక్షకులుగా సూపర్‌వైజర్లు ఎల్. స్వరూపరాణి, బి. హైమావతి పాల్గొన్నారు.

## ఎంఎల్‌సిని కలిసిన పిఆర్‌టి నాయకులు



కోట, మార్చి 11 ప్రభాతవార్త: ఉత్తరాంధ్ర శాసనమండలి సభ్యునిగా మూడోసారి ఎంపికైన గాది శ్రీనివాసులు నాయుడును నెల్లూరు జిల్లా విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం ఉపాధ్యక్షులు పివిఎస్ నారాయణరావు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజేసినట్లు పివిఎస్ నారాయణరావు తెలిపారు. గత పిఆర్‌సిని షెడ్యూలు చేయాలని, ఉద్యోగులకు ఎలాగైతే ఉపయోగపడుతుందో అదేవిధంగా విశ్రాంత ఉపాధ్యాయులకు ఉపయోగపడేలా నవీకరించాలని కోరారు. 2020 జనవరి 1 నుంచి మానిటరీ బెనిఫిట్ ఇచ్చినందుకు 2021 మధ్య రిటైరైన ఉద్యోగులకు జీతాలు, బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. ఆ మేరకు ఎంఎల్‌సి శ్రీనివాసులునాయుడు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని నారాయణరావు తెలిపారు.

## కోట ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేయండి

**- బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు కె.కోటేశ్వరరావు**



కోట, మార్చి 11 ప్రభాతవార్త: కోట సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల స్థాయికి పెంచాలని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను రాష్ట్ర బిజెపి మాజీ ఉపాధ్యక్షుడు కె.కోటేశ్వరరావు కోరారు. మంగళ వారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వరుసగా 8 సార్లు కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఎవరికీ దక్కని ఘనత నిర్మలా సీతారామన్‌కు దక్కినందుకు ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు పలు విషయాలపై ఆమెతో చర్చించారు. నాలుగు మండలాలకు కూడలిగా ఉన్న కోట సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రి స్థాయికి అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంత ప్రజలు మెరుగైన వైద్యం కోసం నెల్లూరు, తిరుపతి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. తీరప్రాంత మండలాల ప్రజల కోసం ఈ ఆసుపత్రిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు, దొరవారిసత్రం, సూళ్లూరుపేట, తడ మండలాల ప్రజలకు ఏటా తుపాను తాకిడికి గురికావాల్సి వస్తుందని, అందువలన చిల్లకూరు నుంచి తడ వరకు తీరప్రాంత మండలాల్లో అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు ఏర్పాటు చేసేలా కృషి చేయాలని కోరారు. ఆ మేరకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని కోటేశ్వరరావు తెలిపారు.

## నిత్యాన్నదానానికి లక్ష రూపాయలు విరాళం

సూళ్లూరుపేట, మార్చి 10 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాత పరమేశ్వరిదేవి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి మంగళ వారం ఒక లక్షా 116 రూపాయల విరాళం అందింది. గూడూరుకు చెందిన వీపూరు విజయకుమార్, వసుంధరాదేవి దంపతులు ఈ చెక్కును దేవస్థానం సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చెంగాళమ్మ ఆలయ ట్రస్టుబోర్డు మాజీ సభ్యులు బైరి పార్థసారథిరెడ్డి, టౌన్ జనసేన అధ్యక్షులు పొన్నా కాటయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైస్ చైర్మన్‌ను పరామర్శించిన నేదురుమల్లి



వెంకటగిరి, మార్చి 11 ప్రభాతవార్త: అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ చేతురాశి బాలయ్యను వైసిపి నియోజక వర్గ సమన్వయకర్త నేదురుపల్లి రాంకుమార్‌రెడ్డి ఆసుపత్రిలో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను రాంకుమార్‌రెడ్డి కోరారు. తొందరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## రైతులు తప్పనిసరిగా ఈకెవైసీ చేయించుకోవాలి



వెంకటగిరి, మార్చి 11 ప్రభాతవార్త: మండలం నందు 4797 ఎకరములలో 2434 మంది రైతులకు పంట యాప్ నందు పంట నమోదు పూర్తి చేయడం జరిగిందని ఏడిఏ నాగార్జున సాగర్ తెలిపారు.ఇప్పటి వరకు 4569 ఎకరములకు సంబంధించి 2312 మంది రైతులకు ఈ కేవైసీ కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం 18వ తేదీ వరకు కొనసాగు ఉందని మండలంలో ఇంకా నమోదు చేసుకొని రైతు సోదరులు తమ గ్రామాలలోని రైతు సేవా కేంద్రాల సిబ్బందిని లేదా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించి ఈ పంట ఈ కేవైసీ చేసుకోవాల్సిందిగా కోరుతున్నట్లు తెలిపారు. సామాజిక తనిఖీ నిమిత్తం నమోదు చేసుకున్న రైతులు జాబితాను రైతు సేవా కేంద్రాలలో ఈ నెల 9 నుండి 14వ తేదీ వరకు ఉంచబడుతుంది గ్రామ సభల ద్వారా రైతుల వివరాలు చదివి వినిపించడం జరుగుతుందన్నారు. వడ్డీ లేని పంట రుణాలు కావాలన్నా మద్దతు ధర పంట ఉత్పత్తులు కొనుగోలు చేయాలన్న పంటల బీమా మరియు పంట నష్టపరిహారం పొందాలన్నా ఈ పంటలో తప్పనిసరిగా నమోదు అయి ఉండాలన్నారు. కాబట్టి రైతులందరూ జాగ్రత్తగా మీ వివరాలను విని ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 19వ తేదీ లోపు వ్రాతపూర్వకంగా తెలియజేస్తే వాటిని సరిచేసి 22వ తేదీకి తుది జాబితా తయారు చేస్తామన్నారు. తుది జాబితా ప్రదర్శన తర్వాత ఎటువంటి మార్పులు చేర్పులు చేయడానికి వీలు పడదని తెలిపారు. ఈ సమావేశంలో ఏవో సుజాత సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

**- సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా**



బాలాయపల్లి, మార్చి 11 ప్రభాతవార్త: ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటా మని గూడూరు సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా హెచ్చరించారు. మండలంలోని హస్త కావేరి గ్రామానికి చెందిన పార్థసారథి నాయుడు సీఎం ప్రజా విజ్ఞప్తుల వేదికలో ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదులు మేరకు సబ్ కలెక్టర్ గ్రామానికి వెళ్లి పొలాన్ని పరిశీలించారు. ఇరు వర్గాల వారిని విచారించారు, ఇదే గ్రామానికి చెందిన పల్లెపార్టీ రమణయ్య ఈ భూమిని మేము కొనుగోలు చేశామని సబ్ కలెక్టర్‌కు తెలిపారు. భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు తీసుకొచ్చి చూపించాలని సబ్‌కలెక్టర్ వారికి తెలిపారు. పత్రాలు లేకపోతే బైండ్ ఓవర్ చేసుకుంటామని తెలిపారు. ఆయన వెంట తహశీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ శ్రీకాంత్ వీఆర్వో మోహన్, సర్వేయర్ తారక రామారావు ఉన్నారు.

## మాజీ సీఎంను కలిసిన కోడూరు దంపతులు



గూడూరు, మార్చి 11 ప్రభాతవార్త: విజయవాడలోనే తాడేపల్లిలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని గూడూరు మాజీ పురపాలక సంఘ ఛైర్పర్సన్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి కోడూరు కల్పలత, సీనియర్ నాయకులు కోడూరు మీరారెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నియోజకవర్గం లోని పార్టీ పరిస్థితులపై చర్చించినట్లు సమాచారం.

## ఎన్నికల హామీల అమలు కోసం వైకాపా పోరుబాట

**- నేడు నయవంచన కార్యక్రమం**

చిత్తూరు, మార్చి 11 ప్రభాతవార్త: 2024 అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని వర్గాలకు వరాలు కురిపించి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ఇప్పుడు ఎన్నికల హామీలను విస్మరించడంతో ప్రతిపక్ష వైకాపా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయాలని బుధవారం రోడ్డెక్కనుంది. విద్యార్థులు, యువతకు సిఎం నారా చంద్రబాబునాయుడు నయవంచన చేయడంతో వైకాపా 'యువత పోరు' పేరిట బుధవారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించడానికి సిద్ధమైంది. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు జిల్లా కేంద్రం చిత్తూరులో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్‌ఆర్ విద్యార్థి విభాగం నాయకులు, యువత, విద్యార్థి సంఘాలు ఉమ్మడి జిల్లా వైకాపా అధ్యక్షులు బి.కరుణాకర్‌రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంకు సంబంధించి చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి మంగళవారం పోస్టర్‌ను ఆవిష్కరించి ఎన్నికల్లో విద్యార్థులకు చేస్తామన్న ఫీజు రీఎంబర్స్ మెంట్ నిధులు సత్వరం విడుదల చేయాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు.

## 30న ఉగాది ఆస్థానం...విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు



తిరుమల, మార్చి11ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 30వతేదీ ఆదివారం తెలుగు నూతన "విశ్వావసు నామ సంవత్సర"ఉగాది పర్వదిన ఆస్థానం శాస్త్రోక్తంగా జరగనుంది. ఈ సందర్భంగా 30వ తేదీవిఐపి బ్రేక్ దర్శనాలు టిటిడి రద్దు చేసింది. అలాగే 29వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.

**-బంగారు వాకిలిలో ఆస్థానం:**

శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆనందనిలయానికి ముందు బంగారు వాకిలిలో 30వతేదీ ఆదివారం తెల్లవారుజామున 3గంటలకు సుప్రభాతం అనంతరం ఆలయ శుద్ధి చేస్తారు. ఉదయం 6గంటలకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామి వారికి, విశ్వక్సేనుల వారికి విశేష సమర్పణ జరుగుతుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విమానప్రాకారం,ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయం లోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత వెంకన్న మూల విరాట్టుకు,ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేస్తారు. ఆ తరువాత పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలివద్ద ఆగమపండితులు, అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు.ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం టిటిడి రద్దు చేసింది. ఇప్పటికే విశ్వావసునామసంవత్సరం పంచాంగాన్ని టిటిడి విడుదల చేసింది.

## త్వరితంగా ఎంపీ ల్యాడ్స్ పనులు పూర్తి

**- కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం**



చిత్తూరు, మార్చి 11 ప్రభాతవార్త: ఎంపి ల్యాడ్స్ కింద మంజూరైన పనులను త్వరితంగా పూర్తి చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశిం చారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో మంగళవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ఎంపి ల్యాడ్స్‌తో చేపట్టిన పనుల పురోగతిపై పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ ఎంపీ ల్యాడ్స్ కింద పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రూ.3.07 కోట్లతో 59 పనులు మంజూరు చేయగా, రూ.2.17కోట్లతో 48పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే ఆర్‌డబ్ల్యుఎస్ పరిధిలో 75 లక్షల రూపాయలతో 17 పనులు మంజూరు అయితే ఇందులో 43.58 లక్షల రూపాయల విలువైన 14 పనులు చేపట్టి పూర్తి చేశారన్నారు. అలాగే మున్సిపల్ శాఖలో 75.57 లక్షల రూపాయల విలువైన 8 పనులు మంజూరు అయితే ఇందులో 25.72 లక్షల రూపాయల విలువైన 4 పనులు చేపట్టి పూర్తి చేశారన్నారు. వీటితో పాటు మరి కొన్ని శాఖల పరిధిలో ఎంపి ల్యాడ్స్ కింద 4.84 కోట్ల రూపాయల విలువైన 90 పనులు మంజూరు అయితే ఇందులో 69 పనులు పూర్తి కాగా 59 పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపు పూర్తయ్యిందన్నారు. మిగిలిన 31 పనులు ప్రస్తుతం పురోగతిలో వున్నాయన్నారు. పురోగతిలో వున్న ఎంపీ ల్యాడ్స్ పనులను సంబంధిత శాఖల అధికారులు సత్వరం పూర్తి చేసి బిల్లులను అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రణాళిక అధికారి సాంబశివరావు, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ రవికుమార్, పంచాయతీరాజ్ ఎస్ఇ చంద్రశేఖర్‌రెడ్డి, సంబంధిత శాఖల ఇఇలు, డిఇలు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల గోష్ఠ చూస్తే... గుండె తరుక్కుపోతోంది

**-వెటర్నరీ జూడాల ఆకలికేకలు...వినబడలేదా...!**

**- ప్రభుత్వం, వర్శిటీ అధికారుల వైఖరి మారాలి.**

**-సమ్మె శిబిరం వద్ద జూడాల తల్లిదండ్రుల హెచ్చరిక.**



తిరుపతి విద్య, మార్చి 11 ప్రభాతవార్త: గౌరవ వేతనం పెంచాలంటూ గత 37 రోజులుగా తరగతులు బహిష్కరించి రోడ్డెక్కి సమ్మె చేస్తున్న వెటర్నరీ జూడాలను మంగళవారం తల్లిదండ్రులు పరామర్శించారు. శిబిరం వద్దకు పెద్ద ఎత్తున తల్లిదండ్రులు చేరుకోగానే విద్యార్థులు ఒక సారిగా ఉద్వేగానికి లోనయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులతో మమేకమై వర్సిటీలో జరుగుతున్న పరిస్థితులను వివరించారు. అందరి వైద్య విద్యార్థులకు ఇస్తున్న స్టైఫండ్‌ను తమకు ఇవ్వాలని నెలరోజులకుపైగా నిరసన వ్యక్తం చేస్తున్నా అధికారులు,ప్రభుత్వం పట్టించుకోలేదని వాపోయారు. మంత్రులు, ఎమ్మెల్యేలు,ఉన్నతాధికారులకు పలు మార్లు విన్నవించినా కనీసం స్పందించడం లేదని తమ గోడును తల్లిదండ్రుల వద్ద మొరపెట్టుకున్నారు.

**-న్యాయం జరిగే వరకు పోరాడండి...అండగా మేమున్నాం**

పశువైద్య విద్యార్థులపై వర్సిటీ అధికారులు చూపుతన్న పక్షపాత ధరణి మంచిది కాదని విద్యార్థుల తల్లిదండ్రులు హితవు పలికారు.వారు గొంతెమ్మ కోరికలు కోరలేదని, న్యాయమైన డిమాండ్ ను మాత్రమే పరిష్కరించమని కోరుతున్నారని తెలిపారు.న్యాయం జరిగే వరకు పోరాట బాటను విడవకూడదని, తాము అండగా నిలుస్తామని అభయహస్తం ఇచ్చారు. దీంతో విద్యార్థులలో కాస్త ధైర్యాన్ని నూరిపోసినట్లైంది.

**- తల్లిదండ్రులతో అధికారుల చర్చలు విఫలం**

విద్యార్థులను పరామర్శించి మద్దుత్తు తెలిపిన అనంతరం వర్సిటీ వీసీ, అధ్యాపకులను తల్లిదండ్రులు కలిశారు. అధికారులు వారితో పలు అంశాలపై చర్చించి నిర్లక్ష్య సమాధనం ఇచ్చారని విద్యార్థులు వాపోయారు.పిల్లలను కంట్రోల్లో పెట్టుకోవడం తెలియదా అంటూ వర్సిటీ అధికారులు తల్లిదండ్రులతో ఘాటుగా మాట్లాడారని వెటర్నరీ జూడాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస మర్యాద కూడా తమ తల్లిదండ్రులకు ఇవ్వకుండా అవమానించారని మండి పడ్డారు. సమస్య పరిష్కారమయ్యేవరకు తమ పిల్లలు సమ్మె విరమించరని తల్లిదండ్రులు అధికారులకు తెగేసి చెప్పి బయటకు వచ్చారు.

**- పిల్లలు రోడ్డుపై ఉంటే గుండె తరుక్కుపోతోంది**

న్యాయం కోసం పిల్లలు గత 37రోజులగా రోడ్డుపై సమ్మె చేస్తున్న దృశ్యాలు చూస్తుంటే గుండె భరువెక్కుతోంది.వైద్య వృత్తిని సమానంగా చూడాల్సిన అధికారులు పక్షపాతం ప్రదర్శించడం సహించలేని విషయం. ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి ఇప్పటికైనా పిల్లలకు న్యాయం చేయాలి.

## పారిశుద్ధ్య చర్యల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుదాం : డిపిఓ

**-సంపద కేంద్రాలను బలోపేతం**



చౌడేపల్లి, మార్చి 11 ప్రభాతవార్త: పారిశుద్ధ్య చర్యల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపు దామని డిపిఓ సుధాకర్ పిలుపు నిచ్చారు. తడి, పొడిచెత్త సేకరణ, చెత్తనుంచి సంపద కేంద్రాలకు తరలింపు వంటి అంశాలపై స్థానిక కేంద్రం వద్ద నియోజకవర్గ స్థాయి ఒక్క రోజు శిక్షణా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ప్రతి ఇంటి నుంచి వెలువడే చెత్తను క్రమం తప్పకుండా సేకరించాలన్నారు. అలా సేకరించిన చెత్త సమీపంలోని సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. అక్కడ తడిచెత్తతో వ్యవసాయానికి పనికి వచ్చే వర్మికంపోస్టు వంటి వాటిని తయారు చేస్తారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు మెరుగు పరచడమే శిక్షణల యొక్క ముఖ్య వుద్దేశ్యమన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చునన్న ప్రభుత్వ సంకల్పాన్ని సమిష్టి కృషి నెరవేర్చాలన్నారు. మండలంలో వున్న చెత్తనుంచి సంపద తయారు చేసే కేంద్రాలను వాడుకలోకి తీసుకొస్తున్నట్లు వివరించారు. శిక్షణలో భాగంగా పట్టణంలోని వీధుల్లోకి వెళ్ళి ఇంటింటి ఉంచి చెత్తను సేకరించి సంపద కేంద్రానికి తరలించారు. అనంతరం పారిశుద్ధ్యం, క్లాప్‌మిత్ర, సంపద కేంద్రాల పనితీరుపై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణలిచ్చారు. అదే విధంగా వాటిపై పరీక్షలు నిర్వహించారు. కుప్పం డిఎల్‌పిఓ రాధాకృష్ణ, డిపిఆర్‌సి షణ్ముగం, ఎంపిడిఓ లీలామాధవి, ఇఓఆర్డీ కృష్ణవేణి, కార్యదర్శి మహేష్, పుంగనూరు, చౌడేపల్లి, సోమల, సదుం, పులిచర్ల, రొంపిచర్ల మండలాలకు చెందిన ఎంపిడిఓలు, ఇఓఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి నుంచి నలుగురికి చెక్కులు పంపిణీ

తిరుపతి కలెక్టరేట్, మార్చి 11 ప్రభాతవార్త: ఆరోగ్య సమస్యలతో సతమతమ వుతున్న నలుగురికి సీఎం నారా చంద్రబాబు నాయుడు సహాయ నిధి నుంచి చెక్కులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పంపిణీ చేశారు. మంగళ వారం మధ్యాహ్నం స్థానిక కలెక్టర్ చాంబర్‌లో చిన్నగొట్టిగల్లు, తిరుపతి, రామచంద్రాపురం, కార్వేటినగరం మండలాలకు చెందిన నలుగురు బాధితులు కుటుంబ పోషణ భారంగా ఉందని సీఎం నారా చంద్రబాబు నాయుడుకు ఆర్థిక సాయం చేయాలని కోరుతూ దరఖాస్తు పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆ నలుగురు బాధితులకు సీఎం ఆర్ఎఫ్ కింద చెక్కులను అందజేశారు.

## ప్రతి ఒక్కరికి ఆధార్ తప్పనిసరి

**- జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్**



చిత్తూరు, మార్చి 11 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరికి ఆధార్ తప్పనిసరిగా అని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్ స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని డిఆర్‌ఓ ఛాంబర్‌లో మంగళవారం జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్ ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్‌డేషన్‌పై సంబంధిత శాఖల అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ మాట్లాడుతూ ఆధార్ నమోదు ప్రక్రియను ఎలాంటి తప్పులు లేకుండా కచ్చితత్వంతో చేయాలని ఆదేశించారు. ప్రతి భారతీయుడికి ఆధార్ తప్పనిసరి అని, ఆధార్‌తో పలు అంశాలు ముడిపడి వున్నాయని, సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికకు ఆధార్ ప్రధానం అని, ఆధార్ నమోదులో పొరబాట్లకు తావు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 2011 సంవత్సరం నుండి ఆధార్ నమోదు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతున్నదని, జిల్లాలో మొత్తం 226 ఆధార్ నమోదు కేంద్రాలు వున్నాయన్నారు. ఇందులో 117 గ్రామ, వార్డు సచివాలయాలు, 7 ఈ-సేవా కేంద్రాలు, 9 పోస్టాఫీసులు, 9 బిఎస్ఎన్ఎల్ కార్యాలయాలు, 14 బ్యాంకులు, 34 వైద్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయాల ద్వారా ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్‌డేషన్ ప్రక్రియ చేపట్టడం జరుగుతున్నదన్నారు. అలాగే బయోమెట్రిక్ అప్‌డేషన్ నిరంతర ప్రక్రియగా వుందని, 5-7 సంవత్సరాల మధ్య పిల్లలకు ఒకసారి, 15-17 సంవత్సరాల వయస్సు మధ్యలో మరోసారి ఆధార్ అప్‌డేషన్ తప్పనిసరి అన్నారు. గత 30 రోజుల నుండి 60,519 మందికి ఆధార్ నమోదు, అప్‌డేషన్ ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో డిఎల్‌డిఓ రవికుమార్, ఎల్‌డిఎం హరీష్, స్త్రీ శిశు సంక్షేమశాఖ పిడి వెంకటేశ్వరీ, పోస్టల్ సూపరిటెండెంట్ లక్ష్మణ్, యూఐడిఎఐ రీజినల్ కార్యాలయం అసిస్టెంట్ మేనేజర్ దామోదర్, జిల్లా కో-ఆర్డినేటర్ మురళీ, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కామదేను వాహనంలో ఊరేగిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుడు

పుత్తూరురూరల్, మార్చి 11 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలోని తిరుపతి రోడ్డులో వెలసిన శ్రీవల్లిదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 53వ సంవత్సరం బ్రహ్మోత్సవ సందర్భంగా మంగళవారం రాత్రి శ్రీ వల్లిదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుడు కామదేను వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉదయం ఆలయంలోని మూల ఉత్సవ విగ్రహాలకు ఆలయ ఆవరణలో ఉన్న పరివార దేవతలకు కూడా అభిషేకాలు, అలంకరణలు చేశారు. అలాగే ఆలయ ప్రదక్షిణం కార్యక్రమం కూడా చేపట్టారు. ఉదయం పుత్తూరు పట్టణానికి చెందిన ఆదిమాన్ గోత్రం వారు ఉభయ దాతగా వ్యవహరించారు. రాత్రి స్వామివారిని, అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు. ఉభయ దాతలుగా ఏ.బాలసుబ్రహ్మణ్యం, ఇన్‌భవల్లి దంపతులు వ్యవహరిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎం.సుందరం, దేవస్థాన అర్చకులు ఎస్.రవిచంద్రన్ గురుకుల్, ఆర్.శరవణన్, తదితరులు పాల్గొన్నారు.

**నేడు ఆలయంలో...**

53వ సంవత్సరం బ్రహ్మోత్సవ సందర్భంగా బుధవారం ఉదయం ఆలయ ప్రదక్షిణం కార్యక్రమ అనంతరం కలశాభిషేకం, మధ్యాహ్నం ఆలయ ఆవరణలో అన్నదానం, సాయంత్రం 6 గంటలకు ధ్వజావరోహణం, రాత్రి భూత వాహనంపై స్వామి, అమ్మవార్ల ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. బుధవారంతో బ్రహ్మోత్సవాలు ముగిస్తాయని వివరించారు.

**CHANGE OF NAME**

I. **POLURI CHIRANJEEVI** (old Name), S/o Poluri Narasimhulu, R/at DNo.1-1, Gandlapalli (V), Advikamaapalli (P), Sambepalli (M), Annamayya Dist.A.O. I have changed my name to **POLURU CHIRANJEEVI** S/o Poluri Narasimhulu. Henceforth I shall be known as **POLURU CHIRANJEEVI** (New Name)